# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | గురువారం, 02- మే - 2024 | సంపుటి : 16 | సంచిక : 292 | పేజీలు 10 | వెల : 6/-


# ఆరు గ్యారంటీలూ ఆగమాగం

## ఫ్రీ బస్సు తప్ప అంతా తుస్సు..

- కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపించింది
- ఇంటి పార్టీగా బిఆర్ఎస్‌ను ఆదరించండి
- నాపై నిషేధమా?
- 48గంటలు నిషేధం పెడితే కార్యకర్తలు 96గంటలు కష్టపడతారు
- అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్‌రెడ్డిపై మౌనమా?
- ఇదేనా ఇసి న్యాయం
- మహబూబాబాద్ రోడ్‌షోలో మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

' మారుమూల గిరిజన ప్రాంతమైన మహబూబాబాద్ ను కెసిఆర్ జిల్లాను చేసిండు.. మరి ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి జిల్లాను రద్దు చేస్తామంటుండు..ఏమంటా రు' అని బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మహబూబాబాద్ ప్రజలను ప్రశ్నించారు. మానుకోట జిల్లా ఉండాలంటే మాలోత్ కవితను గెలిపించి, కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ సెంటర్‌లో నిర్వహించిన రోడ్ షోలో జనాలకు పిలుపునిచ్చారు. 'కాంగ్రెస్ గత ఎన్నికల ముందు అర చేతిలో వైకుంఠం చూపించింది. లేనిపోని అమలు కాని ఎన్నో హామీలను గుప్పించి ప్రజలను ఏమార్చి, మోసం చేసి అధికారంలోకి వచ్చింది' అని ఆరోపించారు. కాంగ్రె స్ ఇచ్చిన హామీల్లో ఒక్క ఉచిత బస్సు తప్ప ఏదీ నెరవేర్చలేదన్నారు. సంక్షేమ పథకాలు మంచివేనని.. ఉచి త బస్సు ద్వారా ఆటో రిక్షా కార్మికులు రోడ్డున పడ్డారని.. అనేకమంది ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి వారికి అన్నివిధాలుగా న్యా యంచేయాలని.. వారి సమస్యల కోసం సాగే ఉద్యమాల్లో త మ పార్టీ వెంట నడుస్తుందన్నారు. దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిందేనని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే ఇచ్చిన హామీలన్నీ కిందపడేస్తారని ఆరోపించారు. 'రైతులకు రైతుబంధు కెసిఆర్ ఎకరాకు పది వేలే ఇస్తాండు.. మేమైతే రూ.15 వేలు ఇస్తామన్నారు. కానీ ఒక్కరికైనా ఇచ్చారా రూ.15 వేలు అని ప్రశ్నించారు. కొత్తవి రాలేదు.. పాతవి ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. వడ్లు కొనేనాథుడే లేడని.. క్వింటాలుకు ఐదొందల బోనస్ కూడా బోగస్ అని పేర్కొన్నారు. ఐదు నెలల్లోనే పంటలు నీరు, కరెంటు లేక ఎండిపోయి రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ ఏమైందని.. మహబూబాబాద్, డోర్నకల్‌లో తాగునీటి కష్టాలతో ప్రజలు విలవిల్లాడుతున్నారన్నారు. కరెంటు సక్రమంగా సరఫరా కావడం లేదన్నారు. రైతు కూలీలకు నెలకు రూ.1200 ఇస్తామని చెప్పారు ఎక్కడైనా ఇచ్చారా అని నిలదీశారు. 'ఎలక్షన్ కమిషన్ నా మీద 48 గంటల నిషేధం విధించింది. అడ్డగోలుగా మాట్లాడినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిషేధం లేదు' అని అన్నారు. ఎలక్షన్ కమిషన్ నిషేధం వల్ల ఎక్కువగా మాట్లాడలేక పోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. నామీద 48 గంటలు నిషేధం విధిస్తే.. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు 96 గంటలు కష్టపడి పనిచేస్తారని ధీమా వ్యక్తం చేశారు. మోడీ రూ.15 లక్షలు వస్తాయని చెప్పారు.. ఏ ఒక్కరికైనా వచ్చాయా అని సభికులను ప్రశ్నించారు. గోదావరి నది నీటిని నరేంద్రమోడీ ఇతర రాష్ట్రాలకు తరలించడానికి ప్రయత్నం చేసినా ముఖ్యమంత్రి సప్పుడు కూడా చేయడం లేదని ఎద్దేవా చేశారు. కృష్ణా నీటిని

మిగతా 10లో..



# కేసీఆర్‌కు ఈసీ షాక్

## 48 గంటల నిషేధం

**కాంగ్రెస్ నేతలపై అసభ్య వ్యాఖ్యల పట్ల ఎన్నికల సంఘం సీరియస్**

**ఎలాంటి రోడ్ షోలు, ఇంటర్వ్యూలు ఇవ్వొద్దని ఆదేశాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీఆర్ఎస్ అధినేత కే చంద్ర శేఖర్ రావు ఎన్నికల ప్రచారానికి కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ) బ్రేక్ వేసింది. కాంగ్రెస్ నేతలపై కేసీఆర్ చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై ఆ పార్టీ రాష్ట్ర నేతలు చేసిన ఫిర్యాదుపై చర్యలు చేపట్టింది. ఇతర రాజకీయ పార్టీలు, ఆ పార్టీల నేతలపై అసభ్యకర వ్యాఖ్యలు చేయకూడదన్న ఎన్నికల నియమావళిని కేసీఆర్ ఉల్లంఘించారని పేర్కొంది. అందుకు గాను ఆర్టికల్ 324 ప్రకారం బుధవారం రాత్రి 8 గంటల నుంచి తదుపరి 48 గంటలు ఎలాంటి రోడ్ షోలు, ఇంటర్వ్యూలు ఇవ్వొద్దని నిషేధం విధించింది. ఎలాంటి బహిరంగ సభలు, ప్రజల ఊరేగింపులు, ర్యాలీలు, షోలు, మీడియాలో ఇంటర్వ్యూలు, పబ్లిక్ ప్రచారాలు చేపట్టవద్దని స్పష్టం చేసింది. ఈ మేరకు బుధవారం ఈసీఐ ప్రిన్సిపల్ సెక్రెటరీ మలై మల్లిక్ నాలుగు పేజీల ఉత్తర్వులను విడుదల చేశారు. ఏప్రిల్ 5న సిరిసిల్లలో మీడియా సమావేశంలో కేసీఆర్ మాట్లాడుతూ 'ప్రజలను బతకడానికి పాపడాలు, నిరోధులు అమ్ముకోమని చెప్పడానికి కాంగ్రెస్ నేతలు కుక్కల కొడుకులా?. నీళ్లివ్వడం చేతకాని లత్కోర్లు రాజ్యమేలుతున్నరు. అసమర్థులు, చవటలు, దద్దమ్మలు ఈ రాజ్యంలో ఉన్నరు. అబద్ధాలతో కేవలం 1.8 శాతం ఓట్లు సాధించి అధికారంలోకి వచ్చారు. పంటలకు రూ.500 బోనస్ ఇవ్వకపోతే మీ గొంతు కోస్తం, చంపేస్తాం' అని కేసీఆర్ అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. ఈ కామెంట్స్ పై ఏప్రిల్ 6న టీపీసీసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జీ నిరంజన్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వీడియో పుటేజీ, ఇతర సాక్ష్యాధారాలను అందించారు. అలాగే ఈసీ.. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ద్వారా నివేదిక తెప్పించుకుంది. కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను జిల్లా ఎన్నికల అధికారి ఇంగ్లీష్‌లోని అనువదించి పంపించారు. ఈ వ్యాఖ్యలను పరిశీలించిన

మిగతా 10లో..

# మజ్లిస్ కోటలో అమిత్ షా



**కాషాయమయంగా మారిన పాత బస్తీ**

**హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థి మాధవీ లతను గెలిపించి పాత బస్తీ అభివృద్ధికి బాటలు వేయాలి**

**రోడ్ షోలో కేంద్ర హోం మంత్రి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మజ్లిస్‌కు కంచుకోట అయిన హైదరాబాద్ పార్లమెంటు స్థానంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎన్నికల ప్రచారం హోరెత్తించారు. తిరుగులేని శక్తిగా ఉన్న మజ్లిస్ స్థానంలో బిజెపి జెండా ఎగురవేసేందుకు బుధవారం రాత్రి భారీ రోడ్ షో నిర్వహించారు. మజ్లిస్ ఇలాఖా అంతా కాషామయంగా మారింది. హైదరాబాద్ పార్లమెంటు స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీలో ఉన్న మాధవీ లతకు మద్దతుగా ఈ రోడ్ షో నిర్వహించారు. పాతబస్తీకి చేరుకున్న అమిత్ షా తొలుత చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లాల్ దర్వాజ నుంచి సుధా టాకీస్ వరకు రాత్రి 8 గంటల నుంచి 9 గంటల వరకు మాధవీలతకు మద్దతుగా

మిగతా 10లో..


# భానుడి ప్రతాపం జనం విలవిల



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నిండు వేసవి నిప్పులు కురిపిస్తోంది. రాష్ట్రంలో అసాధారణ వాతవరణ పరిస్థితులు నెలకొంటున్నాయి. మాడు పగ లే ఎండలతో జనం విలవిలలాడుతున్నారు. దీనికి తోడు సెగలు చిమ్ము తున్న వడగాల్పులు ప్రాణాంతకంగా మారుతున్నాయి. గత రెండు రో జులుగా పెరుగుతున్న వడదెబ్బ మృతుల సంఖ్యే అందుకు అద్దం పడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ వేసవిలో ఇప్పటి వరకూ వడదెబ్బతో 30మంది ప్రాణాలు కోల్పోయినట్టు అధికారుల సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. గత రెండు రోజుల్లోనే ఏకంగా 14మంది మృతి చెందినట్టు సమా చారం. రాష్ట్రం లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ఉత్తర తెలంగాణ సెగలు చిమ్ముతోంది. నల్లగొండ జిల్లా మాడుగుల పల్లిలో 46.2డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరికొన్ని జిల్లాల్లో కూడా ఇదే విధమైన ఉష్ణోగ్రతుల నమోదయ్యాయి. జగిత్యాల జిల్లా జైనాలో 46.2 డిగ్రీలు, అల్లీపురల 46.1 డిగ్రీలు నమోదు అయ్యాయి. కరీంనగర్ జిల్లా వీణ వంక, కొత్తగట్టు, జగిత్యాల జిల్లా కొల్వాయ్ కేంద్రాల్లో 46డిగ్రీలు రికార్డయినట్టు తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వెల్లడించింది. రాష్ట్రంలోని దుల్మిట్ట, వెల్గటూరు, నాంపల్లి, తెల్దేవరపలి తదితర అత్యధిక ప్రాంతాల్లో 45నుంచి 46డిగ్రీల ఉష్ణోగ్రతలు చోటు చేసుకున్నాయి.దక్షిణ , నైరుతి దిశల నుంచి కిందిస్థాయిలో గాలులు తెలంగాణ రాష్ట్రంలోకి వీస్తున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. ఉదయం పది గంటల నుంచే ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. వడగాల్పులు సుర్రుమంటున్నాయి. సాయంత్రం వరకూ వీటి తీవ్రత తగ్గటం లేదు. మరోవైపు ఉక్కపోత చెమటతో నిలువునా తడిపేస్తోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల మధ్య జనం విలవిల లాడిపోతున్నారు. మే నెల మొదటి వారంలో ఉష్ణోగ్రతల తీవ్రతతో పాటు వడగాల్పులు మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్టు వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

# రాజ్యాంగాన్ని మార్చొద్దంటే తప్పా?



**నన్నే బెదిరిస్తారా?**

**కేసులకు భయపడేవాన్ని కాదు**

**గుజరాత్ ఆధిపత్యానికి తెలంగాణ పౌరుషమేంటో చూపుతాం**

**ఖబడ్దార్ మోడీ, షా : సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్**

**కోరుట్లలో కాంగ్రెస్ జనజాతరకు పెద్దఎత్తున తరలొచ్చిన జనం**

**నిజామాబాద్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'నేను కేసులకు భయపడేవాన్ని కాదు.. రాజ్యాంగాన్ని మార్చొద్దని మాట్లాడితే తప్పా? దమ్ముంటే అభివృద్ధి పేరు చెప్పి ఓట్లు అడగాలేగానీ.. రాముని ఫొటోతో కాదు.. నా ఊరికొచ్చి.. నా గడ్డ మీదనే

మిగతా 10లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
02-05-2024


## బీ ఆర్ ఎస్ లో చేరిన జలాల్పూర్ గ్రామ అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు గణేష్



పార్టీ కండువాతో ఆహ్వానించిన ఎంపీ అభ్యర్థి బాగిరెడ్డి గోవర్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ రూరల్ మండలం లోని జలాల్పూర్ గ్రామానికి చెందిన గ్రామ శాఖ అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు గణేష్ బీఆర్ఎస్ పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎంపీ ఎలక్షన్లో గ్రామస్థాయిలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను, సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో గణేష్, షబ్బీర్, హరీష్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనుష ప్రేమ్ దాస్, మండల అధ్యక్షుడు మధుకర్ రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

వీ.సీ ద్వారా ఏర్పాట్లను సమీక్షించిన సీ.ఈ.ఓ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్






ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపడుతున్నామని నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) వికాస్ రాజ్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో పార్లమెంటు ఎన్నికల పోలింగ్, కౌంటింగ్, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, ఎపిక్ కార్డుల పంపిణీ, పోలింగ్ కేంద్రాలలో సదుపాయాల కల్పన, పోస్టల్ బ్యాలెట్ కోసం చేపట్టిన చర్యలు, ఓట్ ఫ్రమ్ హోమ్, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, ఈవీఎం ల ర్యాండమైజేషన్, వాటిని నియోజకవర్గ కేంద్రాలకు తరలింపు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల వద్ద చేపడుతున్న భద్రతా చర్యలు, ఓట్ల లెక్కింపు కేంద్రాలతో పాటు, డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్ల వద్ద చేసిన ఏర్పాట్లు, సువిధ ద్వారా అనుమతుల జారీ, సీ-విజిల్ లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం, పోటీలో ఉన్న అభ్యర్థులకు ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను అందజేయడం తదితర అంశాలపై ఒక్కో జిల్లా వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో ఎన్నికల సన్నద్ధత గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సీ.ఈ.ఓ దృష్టికి తెచ్చారు. 29 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను అందజేయడంతో పాటు ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా అభ్యర్థులందరికీ గుర్తులు కేటాయించామన్నారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కోసం రెండు బ్యాలెట్ యూనిట్లు వినియోగించాల్సి ఉందని, ఈ మేరకు బుధవారం వెయ్యి బీ.యూ లు ఈవీఎం గోడౌన్ కు చేరుకున్నాయని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈసీఐఎల్ ఇంజినీర్ల బృందంచే వాటి ఎఫ్.ఎల్.సీ జరిపిస్తున్నామని, ర్యాండమైజేషన్ అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ నియోజకవర్గ కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. కాగా, ఓటరు సమాచార స్లిప్పులతో పాటు ఓటరు గైడ్, సి-విజిల్ కరపత్రాన్ని సైతం సిబ్బందిచే ఇంటింటికి తిరిగి పంపిణీ చేయిస్తున్నామని అన్నారు. కొత్త ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరుపుతున్నామని, నిర్ణీత గడువులోపు పంపిణీ పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పిస్తూ, అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, 85 సంవత్సరాలు దాటిన సీనియర్ సిటిజన్ ఓటర్లు, దివ్యంగ ఓటర్లు ఇంటి వద్ద నుండే ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ బృందాలకు డమ్మీ బ్యాలెట్ పేపర్ ద్వారా ప్రయోగాత్మకంగా శిక్షణ ఇప్పించామని, పూర్తి పారదర్శకంగా, గోప్యతను పాటిస్తూ ఓటు సేకరించేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే పీ.ఓలు, ఏపీఓలు, ఓపీఓలకు కూడా రెండవ విడత శిక్షణ కొనసాగుతోందని, అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్లు, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పకడ్బందీ ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు పోలీసు బలగాలను మోహరించేలా చర్యలు తీసుకున్నామని సీ.ఈ.ఓ దృష్టికి తెచ్చారు. సువిధ పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను సకాలంలో పరిశీలిస్తూ వెంటవెంటనే అనుమతులు జారీ చేస్తున్నామని, సీ-విజిల్ ఫిర్యాదులతో పాటు జిల్లా స్థాయిలో నెలకొల్పిన కంట్రోల్ రూమ్ కు 1950 ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా సకాలంలో స్పందిస్తూ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికలలో ప్రలోభాలను నివారించేందుకు 22 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు రూ. 50.89 లక్షల నగదు, మరో రూ. 28 లక్షల విలువ చేసే ఆభరణాలను సీజ్ చేయడం జరిగిందని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, జిల్లా పంచాయతీ అధికారి చక్రవర్తి తరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## చిన్నారులకు సమ్మర్ క్యాంప్ (ఒకేషనల్ బైబిల్ క్యాంప్ ప్రారంభం)%జ.ఎ.ం





టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

మే (1) సిద్దిపేట పట్టణంలోని సీఎస్ఐ చర్చ్ ఆధ్వర్యంలో చిన్నారి బాలబాలికలకు ఒకేషనల్ బైబిల్ శిక్షణ తరగతుల ను సోమవారం నుండి స్థానిక దేవాలయంలో పాస్టరు రేవ్. సిహెచ్ ఆంటోనీ చర్చి నాయకుల ఆధ్వర్యంలోప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా బైబిల్ డైరెక్టర్ సిహెచ్ ప్రభావతి ఆంటోనీ మాట్లాడుతూ ఆధ్యాత్మిక జీవితంలో చిన్నారులకు బైబిల్ పై అవగాహన పెంపొందించడానికి పది రోజులు తో పాటు ఈ శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లుగా ఒకేషనల్ బైబిల్ స్కూల్ ద్వారా నేర్చుకున్న చిన్నారులకు వివిధ నీతి వాక్యములను కథలను సాంస్కృతిక ఆటపాటలతో పాటు శిక్షణ శిబిరంలో నేర్చుకున్న వాటిపై పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. గెలుపు పొందిన చిన్నారులకు బహుమానాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో స్థానిక సండే స్కూల్ సూపరెంట్ ఝాన్సీ అనిల్ మరియు ప్రత్యేక సండే స్కూల్ టీచర్స్ ద్వారా శిక్షణ శిబిరం కొనసాగుతుందని ఈ కార్యక్రమంలో స్థానిక చర్చి సంఘ నాయకులు సెక్రటరీ శాంసన్ ట్రెజరర్ సురేష్ స్టువర్ట్ విజయ్ కుమార్ యూత్ సెక్రెటరీ టీ. జాన్లీ బాబు మరియు యూత్ బృందం పాల్గొన్నారు

## చికిలి విద్యార్థినికి పదిలో పడికి పది



టైమ్స్ ఆఫ్ వార్త,- మాక్లూర్

మాక్లూర్ మండల చికిలి గ్రామానికి చెందిన విద్యార్థిని నిన్నవెలుబడిన 10 వ తరగతి పలితాల్లో 10 కి పది జి పి ఎ సాధించిది. చికిలి గ్రామానికి చెందిన పి దేవెందర్ కుమార్తె, పి. అమూల్య, సిరి కొండ మండలములోని సంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుచున్నది, మొన్న 10 వ తరగతి పరీక్షలు వ్రాయగా 10 కి 10 జి పి ఎ సాధించింది. దీనితో తలి తండ్రులతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం పరిచారు.

## నెరవేరని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

కాంగ్రెస్ ప్రభుత్వంలో దౌర్జన్యాలు పెరిగిపోయాయి..

కాంగ్రెస్ బీజేపీ ఒక్కగూటి పక్షులే..

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




నెరవేరని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసింది ఏం లేదని, గతంలో 10 ఏళు మంత్రిగా పని చేసిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏం లేదని, అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తామని బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు అయేషా ఫాతిమా అధ్యక్షతన బుధవారం బోధన్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ హాజరై మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇస్తున్న రైతు బంధు 10 వేల రూపాయలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 15 వేలు ఇస్తామని మోసం చేశారన్నారు. బీఆర్ఎస్ పాలనలో 24 గంటల నాణ్యమైన విద్యుత్తును అందించామని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు కరెంటు కష్టాలు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే షకీల్ పై అనవసరపు కేసులు బనాయించి ఆయనను, ఆయన కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఎంపీగా పోటీలో ఉన్న కవిత ను ఓడగొట్టడానికి బీజేపీ తో కలిసి అరవింద్ కు ఓటు వేయమని చెప్పిన వ్యక్తి సుదర్శన్ రెడ్డి అని ఆరోపించారు. పసుపు బోర్డు, చక్కర కర్మగరం తెరిపిస్తామన్న మాటలు ఉత్తివే అన్నారు. ప్రజల కోసం బస్సు యాత్ర చేపట్టిన కేసీఆర్ గొప్పవాడని కొనియాడారు. అధికారంలోకి రాగానే బోధన్ నుండి బీదర్ రైల్వే లైన్ ఏర్పాటు చేయిస్తానని బోధన్ నుండి తిరుపతి ట్రైన్ ప్రారంభిస్తానన్నారు. మీర్జా పూర్ ట్రైన్ ను తిరిగి బోధన్ నుండి నడిపించే భాద్యత తనదేనన్నారు. చక్కెర కర్మాగారం తెరిపిస్తానని 20 ఏళ్లుగా కాలయాపన చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గల్ఫ్ పాలసీ తీసుకొస్తానని చెప్పిన అరవింద్ ఇప్పటి వరకు తీసుకురాలేక పోయాడని ఆగ్రహించారు. కాంగ్రెస్, బీజేపీ లను ఓడగొట్టి కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ బీజేపీ లకు ఒక్క ఓటు కూడా వేయొద్దని సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్యనే పోటీ ఉంటుందని కాంగ్రెస్ పార్టీ దరిదపుల్లో లేదన్నారు. ముస్లీం లను కాంగ్రెస్ పార్టీ తమ ఓటు బ్యాంకుగా భావిస్తుందని వారిది భ్రమ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ విజి గౌడ్, నాయకులు గంగారెడ్డి, రవీందర్ యాదవ్, రజాక్, నక్క లింగారెడ్డి, బీర్కూర్ శంకర్, రుద్ర సత్యనారాయణ, కృష్ణ, రవి శంకర్ గౌడ్, మధు, వడ్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ కు చేరుకున్న అదనపు బ్యాలెట్ యూనిట్లు

కలెక్టర్ పర్యవేక్షణలో ఎఫ్.ఎల్.సీ నిర్వహణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్





పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్లు బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ కు చేరుకున్నాయి. నిజామాబాద్ నియోజకవర్గ స్థానం నుంచి 29 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున పోలింగ్ నిర్వహణ కోసం రెండు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. దీంతో ఎన్నికల సంఘం నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ కు హైదరాబాద్ లోని ఈ.సీ.ఐ.ఎల్ నుంచి అదనంగా వెయ్యి బ్యాలెట్ యూనిట్లను కేటాయించింది. ఈ మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పర్యవేక్షణలో బ్యాలెట్ యూనిట్లను ఈ.వీ.ఎం గోడౌన్ లో భద్రపరిచారు. ఈ.సీ.ఐ.ఎల్ ఇంజినీర్లచే బ్యాలెట్ యూనిట్లను మొదటి దశ పరిశీలన (ఎఫ్.ఎల్.సీ) చేపట్టారు. ర్యాండమైజేషన్ నిర్వహించిన మీదట, బ్యాలెట్ యూనిట్లను పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు తరలించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సాకేత్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్ తదితరులు ఉన్నారు.

## ఇంటింటా కాంగ్రెస్ నాయకుల ప్రచారం..

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలి..

పట్టణ నాయకులు..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ని అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని బోధన్ పట్టణ కాంగ్రెస్ నాయకులు కోరారు. బుధవారం బోధన్ పట్టణంలోని పలు వార్డులలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతుగా మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు అందించారు. హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ కి భారీ మెజారిటీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పాషా మోయినుద్దీన్, కౌన్సిలర్లు శ్రీకాంత్ గౌడ్, మీర్ నజీర్ అలీ, జిల్లా అధికార ప్రతినిధి ప్రమోద్, నాయకులు అర్షద్ పాషా, రాములు, విష్ణువర్ధన్ రెడ్డి, జహీర్, మోహిద్ తదితరులు పాల్గొన్నారు.

## సైక్లింగ్ క్రీడ ఆశ్చర్యానికి అభివృద్ధికి చలపతిరావు ఎంతో కృషి

జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాజ్ కుమార్ సుబేదార్

ఘనంగా భూలోకం చలపతిరావు జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సైక్లింగ్ అసోసియేషన్ కు మారుపేరుగా నిలిచిన భూలోకం చలపతిరావు 63వ జయంతి సందర్భంగా నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని స్నేహ సొసైటీ పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైకిల్ సంఘం సభ్యులు చలపతి రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ సంగం ఉపాధ్యక్షుడు రాజ్ కుమార్ సుబేదార్ మాట్లాడుతూ జిల్లాలో సైక్లింగ్ క్రీడ ప్రాచుర్యానికి, అభివృద్ధికి చలపతిరావు ఎంతో కృషి చేశారని, జాతీయస్థాయి సైక్లింగ్ ఎంతో మంది సైక్లిస్టుకు శిక్షణ ఇచ్చి వారు జాతీయ స్థాయిలో పాల్గొనే లాగా చేశారని అన్నారు. మరొక ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో కూడా సైక్లింగ్ లో జిల్లా క్రీడాకారులను ప్రోత్సహించి వారు జాతీయ స్థాయిలో పాల్గొన్న విధంగా వారికి ప్రోత్సాహం కల్పించారాని అన్నారు. ఈ కార్యక్రమంలో సైకిల్ సంఘం సభ్యులు శ్రీధర్ రావు, రాకేష్ కుమార్, వినోద్ రెడ్డి, స్నేహ సొసైటీ సెక్రటరీ డాక్టర్ సూరి సిద్దయ్య పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
02-05-2024
3

# ఇందూరు గడ్డపైనే పసుపు బోర్డు కార్యాలయం

**జీవన్ రెడ్డి దొంగ ఎటాక్ చేయించుకొని బిజెపిపై రుద్దే ప్రయత్నం చేయక మానరు**

**కోట్లాదిమందికి బువ్వ పెట్టేది మోడీ ప్రభుత్వమే**

**6 గ్యారంటీల దృష్టి మళ్లించేందుకు రిజర్వేషన్లపై మాట్లాడుతున్నారు**

**స్వాతంత్రం వచ్చిన తర్వాత అత్యంత కీలకమైన ఎన్నికలు ఇవే**

**విలేకరుల సమావేశంలో బిజెపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఇందూరు గడ్డపైనే పసుపు బోర్డు కార్యాలయం ఏర్పాటు చేస్తామని, 6 గ్యారంటీల దృష్టి మళ్లించేందుకే కాంగ్రెస్ నాయకులు రిజర్వేషన్లపై మాట్లాడుతున్నారని భారతీయ జనతా పార్టీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుందాగా వ్యవహరించు... చిల్లర రాజకీయాలు మానుకో అని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ప్రధాని మోడీపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ%ొ% ఒకవైపు ప్రపంచ దేశాలు సైతం ప్రధాని మోదీ చేస్తున్న పాలనపై హర్షం వ్యక్తం చేస్తుంటే, అభివృద్ధిని చూసి ఆకర్షితులవుతుంటే, ప్రపంచానికే ఆదర్శ నాయకుడిగా ముక్తకంఠంతో మరోసారి మోడీ ప్రధాని కావాలని ఎదురు చూస్తున్న తరుణంలో కాంగ్రెస్ నాయకులు ప్రధాని మోడీ పై మాట్లాడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు పదవులపై ఆశ లేదని, ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చామన్నారు. రేవంత్ భాష, కేసీఆర్ భాష రెండు ఒకేలా ఉన్నాయన్నాని, రేవంత్ రెడ్డి తీరు మార్చుకోవాలని లేని పక్షంలో కెసిఆర్ కు పడిన గతి రేవంత్ కు పడుతుందని అన్నారు. తీరు మారకుంటే రేవంత్ రెడ్డి చరిత్రలో 420 లా మిగిలిపోతావని విమర్శించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలోనే అత్యంత కీలకమైన ఎన్నికలు ఇవేనని అన్నారు. అమలు కానీ హామీలు ఇచ్చి ఆరుగ్యారెంటీలపై ప్రజల దృష్టి మళ్లించేందుకే కాంగ్రెస్ నాయకులు డ్రామాలు ఆడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిసెంబర్ లో షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామన్న రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు కాలయాపన చేస్తున్నాడని, నిజాంబాద్ లో సెప్టెంబర్ 17 అని, మరోచోట మరో తేదీని ప్రకటిస్తూ స్టేట్మెంట్స్ మారుస్తున్నారన్నారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీ విషయంలో రేవంత్ రెడ్డి రోజుకో ప్రకటన చేస్తున్నారన్నారు. షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని వేసిన కమిటీ టైం పాస్ చేయడం తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభి వృద్ధి శూన్యమని మండిపడ్డారు. పసుపు బోర్డుపై పదేపదే రాలేదని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని, ఇందూరు గడ్డపైనే పసుపు బోర్డు అని ధర్మపురి అరవింద్ నొక్కి చెప్పారు. అవగాహన రాహిత్యంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని అన్నారు. అధికార యావ కోసం కాంగ్రెస్ నాయకులు రాజకీయాల్లోకి వచ్చారన్నారు. జీవన్ రెడ్డి 17సార్లు ఎన్నికల్లో పోటీ చేస్తున్నావ్.. వయసుకు తగ్గట్టు మాట్లాడాలని, రోజుకో అబద్ధం చెప్పి ప్రజలను మోసం చేయ వద్దని సూచించారు. జీవన్ రెడ్డి చిల్లర పనులు మానుకోవాలని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. భారీ మెజార్టీతో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కోట్లాదిమందికి బువ్వ పెట్టేది మోడీ ప్రభుత్వమేనని, బిజెపి గెలుపును ఆపే దమ్ము ధైర్యం ఎవరికి లేదన్నారు. ఈ సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పోతనకర్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె గంగారెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూసారము,వాతావరణ కాలుష్యాన్ని కాపాడేందుకు చర్యలు చేపట్టాలి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

దీపావళి పండగ సందర్భంగా టపాకాయలు కాల్చడం వల్ల వాతావరణం కలుషితమై అనేక అనర్ధాలకు దారితీస్తుందనే దృష్టితో సుప్రీంకోర్టు పండగ రోజు రెండు గంటలు మాత్రమే టపాకాయలను కాల్చాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందనే విషయం తెలిసిందే.అయితే రైతులు తమ పంట పొలాల్లో యంత్రాల ద్వారా కోసిన పంటల యొక్క వ్యర్థాలను మరియు మిగుళ్లను(కొయ్యలను) కాల్చివేస్తూ వాతావరణ కాలుష్యానికి పాల్పడడమే కాకుండా భూసారాన్ని సైతం నశింప చేస్తున్నారు.వరి ధాన్యం కోతల అనంతరం మిగిలిపోయిన కోయ్యల ను తగుల బెట్టడంతో పంటలకు మేలు చేసే సూక్ష్మ క్రిములు,వానపాములు నశించి పోతున్నాయి. ప్రస్తుతం పంట కోతలు పూర్తవడంతో వ్యవసాయ భూముల్లో రైతులు ఈ విధమైన చర్యలు చేపట్టడంతో ఎంత మేర నష్టపోతున్నమో వాతావరణ కాలుష్యం మనపై ఎంత మేరకు ప్రభావం చూపుతుందో గుర్తించలేకపోతున్నాం.వీటిపై ప్రభుత్వాలు, న్యాయస్థానాలు ఎలాంటి చర్యలకు ఉపక్రమిస్తోందని వాతావరణ ప్రేమికులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.అయితే పంట పొలాల్లో మిగిలి పోయిన వరి కొయ్యలను,వ్యర్థాలను పంట పొలాల్లోనే నిక్షిప్తమయ్యే చర్యలు చేపట్టాలని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఘజియాబాద్ లో గల జాతీయ సేంద్రియ వ్యవసాయ క్షేత్రం నిపుణులు పేర్కొంటున్నారు.వ్యర్థాలు పంటపొలాల్లో నిక్షిప్తమైయ్యేందుకు రైతులు"వేస్ట్ డీకంపోజర్"ను వాడి భూసారాన్ని అలాగే వాతావరణ కాలుష్యాన్ని కాపాడాలని వారు సూచిస్తున్నారు.

## కార్మిక దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త మెండోరా



మే (1) కార్మిక దినోత్సవ సందర్భంగా పోచంపాడు సోంపేట గ్రామాల పంచాయతీ కార్మికులు జెండాను ఎగురవేసినారు ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ ఆ రోజుల్లో కార్మికులు చేసిన బలి యాగాలను స్మరించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గణేష్. మిట్ట ముత్తన్న ప్రసాద్ మల్లేష్ ఎర్రన్న అజ్జు తదితరులు పాల్గొన్నారు

## ట్రాక్టర్ బోల్తా కొట్టి రైతు మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



చెరువు కట్టపై వెళుతూ ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ బోల్తా పడి ఓ రైతు మరణించిన ఘటన ఠాణాకలాన్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాలిలా ఉన్నాయి....ఎడపల్లి మండలం ఠాణాకలాన్ గ్రామంలో మఠం నర్సయ్య (45) అనే రైతు తన ట్రాక్టర్ తో పోలం దుక్కి దున్ని తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో గ్రామ శివారులో గల రాంపూర్ చెరువు కట్టపై వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా కొట్టింది.బోల్తాపడ్డ ట్రాక్టర్ కింద పడి నర్సయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.విషయం తెలుసుకున్న గ్రామస్తులు, కుటుంబీకులు ఎడపల్లి పోలీసులకు సమాచారం అందించారు.స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బోల్తా కొట్టిన ట్రాక్టర్ ను పరిశీలించి ట్రాక్టర్ క్రింద ఇరుక్కుపోయిన నర్సయ్య మృతదేహాన్ని వెలికితీసారు. మృతుడికి భార్య,ఓ కూతురు,ఓ కొడుకు ఉన్నారు. మృతుని భార్య మఠం విజయ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సమ్మర్ కోచింగ్ క్యాంప్ సాఫ్ట్ బాల్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేశ విశిక్షణ శిబిరాన్ని విద్యార్థులు క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సాఫ్ట్బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిట్టపల్లి లో ప్రధానోపాధ్యాయుడు సుశీల్ కుమార్ ఆధ్వర్యంలో, జిల్లా సంఘం కార్యదర్శి గంగ మోహన్ శిక్షణలో ఏర్పాటు చేసిన సాఫ్ట్ బాల్ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో నెలరోజులపాటు నిర్వహించే సాఫ్ట్ బాల్ శిక్షణ శిబిరాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని శిక్షణలో మెలికలు నేర్చుకుని జాతీయ అంతర్జాతీయ పోటీలను రాణించేలా కృషి చేయాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని తోడ్పడతాయని అన్నారు. ఫోన్లకే పరిమితం కాకుండా ఉదయం సాయంత్రం ఏదో ఒక క్రీడలో తప్పనిసరి పాల్గొనాలని అన్నారు. ఈ శిక్షణ శిబిరానికి కోచ్ గా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మర్కంటి గంగా మోహన్ వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు గుండ వినయ్, హెచ్. అనికేత్, భుక్య అంజలి, బానోత్ సంతోష్, తేజావత్ గంగాధర్, సిర్నపల్లి సాయిలు, పాఠశాల క్రీడాకారులు పాల్గొన్నారు.

## పంట పొలాల్లో అగ్ని ప్రమాదం

**ఘటన స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బాన్సువాడ మండలంలోని హనుమాజిపేట్ గ్రామంలో పంట పొలాల్లో అగ్ని ప్రమాదం జరిగిందని తెలుసుకొని బుధవారం బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇం చార్జ్ , మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి అక్కడికి చేరుకొని రైతులను పరామర్శించడం జరిగింది. చాకలి సాయవ్వ అనే రైతు జొన్నలు కాలిపోవడం జరిగింది. జొన్నలను కాటా చేసే విధంగా చూస్తానని రైతుకు భరోసా యివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుభాష్ , వెంకా గౌడ్ , డాక్టర్ సంజులు , తోపాటు రైతులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల కోసం పోరాడుదాం..

**ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు వరదయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



కార్మిక హక్కుల కోసం, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం పోరాడుదామని ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు పుట్ట వరదయ్య పిలుపునిచ్చారు. బుధవారం బోధన్ పట్టణంలోని ఇఫ్టూ కార్యాలయంలో 138వ మే డే దినోత్సవం పురస్కరించుకొని ఎర్ర జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో 8గంటల పనిదినం కోసం కార్మికులు పోరాడి తమ హక్కులను సాధించడం జరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు చికాగో పోరాట స్ఫూర్తి తో ఉద్యమించి హక్కులను, సంక్షేమ పథకాలు సాధించుకోవడం జరిగిందన్నారు. నేటి కార్పోరేట్ ప్రపంచీకరణ యుగంలో కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు కాలరాయబడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. సంపద కోద్ది మంది చేతుల్లో పోగవుతున్నదని అసమానతలు పెరుగుతున్నాయని, శ్రమకు తగ్గ ఫలితం అందక కార్మిక లోకం అవస్థలు ఎదుర్కోంటుందన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి తీవ్రమైన నష్టం చేసిందని మండిపడ్డారు. 8గంటల పని దినం 12గంటలకు పెంచిందన్నారు. సమ్మె చేసే హక్కు, సంఘాలు పెట్టుకునే హక్కు లేదంటూ చట్టాలు చేసి కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. కనీస వేతన చట్టం అమలు చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానాన్ని అమలు చేస్తుందని, కార్మిక వర్గం ఐక్యం కాకుండా కులం, మతం, ప్రాంతం అంటూ వారి మధ్య విభేదాలు, విద్వేశాలు సృష్టిస్తుందని ఆరోపించారు. మతోన్మాద పాసిస్టు ఎజెండా మోడీ ప్రభుత్వం దేశంలో అమలు చేస్తుందని దీనికి వ్యతిరేకంగా కార్మికలోకం సంఘటిత ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, లక్ష్మణ్ గౌడ్, బోధన్ టీసీఎస్ అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, పీవైఎల్ రాష్ట్ర నాయకుడు శ్రావణ్ కుమార్, రాజశేఖర్, వినోద్, రాజేందర్ గౌడ్, సాయా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఎల్ డిపోలో మేడే ఉత్సవాలు

**జెండా ఎగురవేసిన కార్మిక నాయకుడు**

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



.మాక్లూర్ మండలములోగల ఇండియన్ మేడ్ ఫర్ లిక్కర్ డిపోలో మేడే ఉత్సవాలు కార్మికులు ఘనంగా జరుపుకొన్నారు. కార్మిక సంఘం నాయకుడు శ్రీనివాస్(దుబాయ్ శ్రీను ) జెండాను ఎగురవేసి తోటికార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భముగా సి ఐ టి యు మండల కార్యదర్శి,, జిల్లా నాయకులు కొండ గంగాధర్ మాట్లాడుతూ. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం అని,చికాగోలో వున్న కొంతమంది రక్తతర్పణం చేసి, కేవలం తమ దేశంలో వుండే కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికంతటికీ కొత్త వెలుగును అందించారని అన్నారు . ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే, మా శక్తికికూడ పరిమితులుంటాయి. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి (రెస్టు), ఇంకా ఎనిమిది గంటలు రిక్రీయేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్నారని అన్నారు . ఇది పారిశ్రామిక యుగం ఏర్పడిన తర్వాత కలిగిన మార్పుఅని తెలియజేశారు. కార్యక్రమములో, వీరితోపాటు కార్మికులు లక్మినారాయణ, లక్ష్మణ్ .కుమార స్వామి, రమేష్, ఏ.కుమార్, అయ్యుబ్, నిజాం, ఎస్ శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో ఎంపీడీఓ గోపాల కృష్ణ ఉద్యోగ విరమణ సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని ఎంపీడీవో గోపాల కృష్ణ, రెంజల్ మండల దండిగుట్ట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు, ఎస్జిటి శోభారాణి సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. బుధవారం స్థానిక ఓ ఫంక్షన్ హాల్లో ఎంపీడీవో గోపాల కృష్ణ, శోభారాణి ఉద్యోగ విరమణ సందర్భంగా మండల పరిషత్ పలు పంచాయతీల ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు.ఈసన్మాన సభలో జడ్పీ సీఈఓ ఉష, పిఆర్టియూ జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, డిపిఓ తరుణ్ కుమార్ లు మాట్లాడుతూ... ఎంపీడీఓ గోపాలకృష్ణ సేవలు ఎనలేనివని అన్నారు. ఎంపీఓగా సూపరింటెండెంట్గా వివిధ హొదాల్లో పనిచేసి ఎంపీడీవోగా ఉద్యోగ విరమణ చేయడం అభినందనీయమన్నారు.శోభారాణి తన వృత్తిలో విద్యార్థులకు విద్యనందించడంలో విశేష సేవ చేశారన్నారు.అనంతరం ఎంపీడీఓ గోపాలకృష్ణ మాట్లాడుతూ... ఇన్ని రోజులు బాధ్యతలు నిర్వహించడంలో, విధులను అందరి సహకారంతో నిర్వహించానని తోటి ఉద్యోగులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.ఈసందర్భంగా పలువురు పంచాయతీ కార్యదర్శులు,మండల పరిషత్ సిబ్బంది, ఎడపల్లి, రెంజల్ మండల ప్రభుత్వ ఉపాధ్యాయులు శాలువలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ రజితయాదవ్, ఎంపీపీ శ్రీనివాస్, పలు మండలాల ఎంపీడీఓలు, ఎంఈఓ రామారావు, మండలంలోని ఆయాగ్రామాల పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పలువురు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## జిజిహెచ్ లో హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హజ్ యాత్రకు వెళ్లే వారికోసం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళ్ళడానికి 375 యాత్రికులు నమోదు చేసుకోగా అందులో సుమారు 330 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆన్లైన్ లో నమోదు చేశామని తెలిపారు. ఇందులో భాగంగా వారికి వ్యాక్సినేషన్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
02-05-2024
4

# కరప్షన్ ను తీసుకొచ్చిందే కాంగ్రెస్..

**ఆరు గ్యారెంటిలను చూపించి ప్రజలను మోసం చేశారు.**

**రైతులకు 5వందల బోనస్ ఇస్తామని మోసం చేసారు.**

**ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా మళ్ళీ ఓట్లు ఎలా అడుగుతారు..**

**బోధన్ లో ఎంపీ అరవింద్**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ఓట్ల కోసం దేవుళ్లపై ఒట్లు వేయడం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా మళ్లీ ఓట్లు అడగడం ఏంటని ఎంపీ ధర్మపురి అర్వింద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బుధవారం బోధన్ నియోజకవర్గం లోని సాలూర, కల్దుర్కి మండలాల్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంటు బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నెరవేరని హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిందని అన్నారు.రెండు లక్షల రుణ మాఫీ అటకెక్కిందని ఎద్దేవా చేశారు. ఉపాధిహామీ పనులు చేసిన కూలీలకు ఇవ్వడానికి నిధులు ఇవ్వలేని అసమర్థత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగు తుందన్నారు. రైతులకు వరి మద్దతు ధర 500 రూపాయలు ఇస్తామని నేటి వరకు ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు.లక్ష తులం బంగారం ఎటుపోయిం దని ప్రశ్నించారు.కొత్తగా దేవుళ్ళ పై ఒట్లు వేస్తూ ఓట్లు అడగడం ప్రారంభించారు. దేశంలో యూసీసీ, త్రిబుల్ తలాక్, ఎన్ఆర్సీ లాంటి వాటితో ముస్లిం మహిళలకు మేలు చేకూరుతుందన్నారు. దేశభద్రత, ధర్మరక్షణ కోసం మళ్లీ మోదీని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారతీయ జనతా పార్టీని గెలిపించి నరేంద్ర మోడీ ని మూడోసారి ప్రధాని ని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి,బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, మండలాల అధ్యక్షులు మనోహర్, ప్రవీణ్, ఇంద్ర కరణ్ ,కొలిపాక బాలరాజు,సరీన్,రెంజల్ వైస్ ఎంపీపీ యోగేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు..

# విద్యుత్తు సంస్థలు భద్రతను పాటిస్తూ విధులు నిర్వర్తించాలి

**భద్రత వారోత్సవాల ప్రారంభోత్సవంలో నోడల్ ఆఫీసర్, వరంగల్ సీజీఎం బి. అశోక్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విద్యుత్ సంస్థలు భద్రతను పాటించడంతోపాటు విధులు నిర్వర్తించాలని నోడల్ ఆఫీసర్, వరంగల్ సిజిఎం బి. అశోక్ పిలుపునిచ్చారు. ఈ భద్రత వారోత్సవాలు మే 1 నుంచి 7వ తారీఖు వరకు జిల్లాలో విద్యుత్ భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నోడల్ అధికారి, వరంగల్ సిజిఎం బి. అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరితో భద్రత ప్రతిజ్ఞ చేయించారు. మన కుటుంబ సభ్యులు మన వినియోగదారులు మన బాగు గురించి మనం ఆలోచించాల్సిన అవసరం ఉందని, ఉదయం ఇంటి నుంచి బయలుదేరేటప్పుడు మన భార్య పిల్లలు మనం మళ్ళీ తిరిగి వస్తామని చూస్తారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మనం విద్యుత్తు సంస్థలు భద్రతను పాటిస్తూ పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా సీఎండి టీఎస్ ఎన్పీడీసీఎల్ పంపించిన సందేశాన్ని అందరికీ వినిపించారు. లైన్ల పై పని చేసే సమయంలో లైన్ క్లియర్ తీసుకున్నారా, ట్రాన్స్ఫార్మర్ ఆఫ్ చేశారా, ఫ్యూజులు తీశారా, ఏబిస్విచ్చు సరిగ్గా ఓపెన్ చేశారా, ఎర్తింగు చేయబడిందా ఇవన్నీ చూసుకొని మనం పని చేయాల్సిన అవసరం ఉందని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఆపరేషన్ ఎస్ ఈ ఆర్ రవీందర్, డి ఈ ఆపరేషన్ ఎం శ్రీనివాస్, టెక్నికల్ వెంకటరమణ, పట్టణ ఏ డి ఈ లు ప్రశాంత్ రెడ్డి, ఆర్. చంద్రశేఖర్, తోట రాజశేఖర్, వీరేశం, పట్టణ ఏఈలు నాగ శర్వాణి, నగేష్, గంగా శేఖర్, శ్రీవిద్య, అన్నయ్య, అసరుద్దీన్, ప్రణయ్ నిజాంబాద్ పట్టణ సబ్ డివిజన్లోని సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 31వరకు సాయిబాబా ఆలయంలో అన్నదానం...





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం నుండి నెల రోజుల పాటు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్వరశర్మ తెలిపారు.ఈమేరకు బుధవారం బోధన్ ఏసీపీ శ్రీనివాస్, సిఐ నరేష్ కుమార్ లు సాయిబాబా అన్నదాన సత్రంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఎండాకాలం దృష్టిలో పెట్టుకుని భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెంకటేశ్వర శర్మ వెల్లడించారు. వేసవికాలంలో పేదవారికి, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం మే నెలలో నెల రోజులపాటు నిర్వహిస్తామన్నారు.ఆకలితో అలమటించే పేదవారికి, వృద్ధులకు అన్నదానం చేయడమనేది తనకు దక్కిన అదృష్టమని పేర్కొన్నారు. బుధవారం నుండి ప్రారంభమైన అన్నదాన కార్యక్రమాన్ని ఈ నెల 31వరకు నిరంతరాయంగా పేదవారికి,భక్తులకు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం పేదలను దృష్టిలో పెట్టుకొని ఎండాకాలంలో నెలరోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఏసీపీ శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సాయిబాబా భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగమే మాకు పవిత్ర గ్రంధం

**అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా 9వ డివిజన్ ఎన్నికల ప్రచారానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. బిజెపి స్థానిక నాయకులతో కలిసి ఇంద్రాపూర్ లో ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతు నగరంలో ప్రజలు ఎక్కడికి వెళ్లిన మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నారు, ఆశీర్వదిస్తున్నారని, బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగమే మాకు పవిత్ర గ్రంధం అని, మహాభారతం, బైబిల్, ఖురాన్ తో సమానమని దానిని రద్దు చేస్తాం అని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలలలో ప్రజల విశ్వసాన్ని కోల్పోయిందని, ప్రజలు ప్రశ్నిస్తున్నారని, తిరగబడుతున్నారని, ఆరు గ్యారంటీల, 420 హామీల నాటకం బట్టబయలు అవుతుందని, ప్రజల దృష్టి మరల్చడానికి కాంగ్రెస్ బిజెపి పై బురద చళ్ళుతుందని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, బిజెపి మోడీ తోనే దేశ అభివృద్ధి సాధ్యం అని నమ్ముతున్నారని, దేశ ప్రజలందరు మోదీ వెంట ఉన్నారని, తప్పకుండ ఇందూర్ లో మరో సారి కాషాయ జెండా ఎగురావేస్తాం అని అన్నారు. అర్బన్ నుంచి అత్యధిక మెజారిటీ సాధిస్తాం అని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ కార్పొరేటర్ సాదు సాయి వర్ధన్, బిజెపి నాయకులు నాగరాజు, కిరణ్, కర్ణవర్ధన్, సాయినాథ్ మారుతి, అంబదాస్, ముక్తార్ సింగ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉద్యోగ విరమణ పొందిన పోలీసు సిబ్బందికి ఘనంగా వీడ్కోలు

**నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్




నిజామాబాద్ పోలీస్ శాఖలో ఎప్రిల్ 30న "పదవి విరమణ" పొందిన వారికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ చేతుల మీదుగా ఘనంగా వేడుకలు పలికారు. ఉద్యోగ విరమణ పొందిన వారిలో సయ్యద్ మక్సూద్ అహ్మద్, ఆఫీస్ సూపరింటెండెంటు, నిజామాబాద్ పోలీస్ శాఖలో 42 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసి పదవి విరమణ పొందినారు. జి. మనోహర రావు, ఎస్.ఐ గా జిల్లా స్పెషల్ బ్రాంచ్ నిజామాబాద్ పోలీస్ శాఖలో 39 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసి పదవి విరమణ పొందారు. ఎస్. నర్సింహ రావు, ఎ.ఎస్.ఐ గా టౌన్ 4 పోలీస్ స్టేషన్ లో నిజామాబాద్ పోలీస్ శాఖలో 34 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసి పదవి విరమణ పొందారు. హెచ్. నాగేశ్వర్ ఎ.ఆర్.ఎస్.ఐగా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నిజామాబాద్ పోలీస్ శాఖలో 34 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసి "పదవి విరమణ పొందారు. పి. రమణా రెడ్డి హెడ్ కానిస్టేబుల్ గా (1449) పోలీస్ హెడ్ క్వార్టర్స్ నిజామాబాద్ పోలీస్ శాఖలో 33 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసి పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పదవి విరమణ వీడ్కోలు ఘనంగా జరిగింది. వీరికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ చేతుల మీదుగా శాలువలతో సత్కరించి ఘనంగా వేడుకలు పలికారు. మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంతో పనివత్తిడితో విధులు నిర్వహించి, ఎలాంటి రిమార్కు లేకుండా పదవి విరమణ చేయడం ఎంతో గోప్ప విషయమని, ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని, మీరు డిపార్టుమెంటు లకు చేసిన సేవలు ఎంతో ఘననీ యమని ఆయన ప్రశంసించారు. పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చినా మీకు ఎల్లవేళల సహాయ పడుతామని, మీరు మీ కుటుంభ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తు భాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి అడ్మిన్ బి. కోటేశ్వరరావు, ఎ.ఎస్.పి శేషాద్రిని రెడ్డి, ఐ.పి.యస్., స్పెషల్ బ్రాంచ్ ఎ.సి.పి ఎస్. శ్రీనివాస్ రావ్, ఆర్మూడ్ రిజర్వు ఎ.సి.పి కె. నాగయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, రిజర్వు ఇన్స్పెక్టర్ అడ్మిన్ డి. వెంకట్, ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు షకీల్ పాషా, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేసి తీరుతాం

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ అభ్యర్థిగా సురేష్ షెట్కర్ నామినేషన్ పూర్తయిందని పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రచారం మొదలుపెట్టాలని సూచించారు . బి.ఆర్.ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి కుటుంబ అభివృద్ధి తప్ప ఏమీ లేదు. అంతా అవినీతి అని అన్నారు. కేసీఆర్ ఈ పార్లమెంట్ ఎలక్షన్లలో ఒక్క సీటు కూడా గెలవలేవని 14 సీట్లు గెలుస్తా అని గొప్పలు చెప్పుకుంటున్నాడని.మహారాష్ట్రలో చక్రం తిప్పుతానని ఒక్క సీటు అయినా గెలిచాడా అని గుర్తు చేశారు కవిత లిక్కర్ స్కామ్ లో జైలుకు వెళ్లిందని, కేటీఆర్ ఫోన్ టాపింగ్ లో ఇరుక్కున్నాడని అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి తన హుందాతనాన్ని కాపాడుకోవాలని హితువు పలికారు. డబల్ బెడ్రూంల లబ్ధిదారుల విషయంలో మీ ప్రభుత్వంలో ఉన్న సర్పంచులు, నాయకులు, లబ్ధిదారులకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా వాడుకున్నారని, ఈ ఎలక్షన్స్ తర్వాత వారితో చర్చించి డబ్బులు ఇప్పిస్తామని, కొత్తగా డబుల్ బెడ్ రూమ్ కట్టుకునలనే వారికి డబల్ బెడ్ రూమ్ ఇస్తామని, అంతేగాక ఆగస్టు 15 వరకు 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని ఆయన గుర్తు చేశారు. అమలు అయినా కాబోయే పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం కొనసాగించాలని కార్యకర్తలను సూచించారు.బాన్సువాడ నియోజకవర్గం లోని అన్ని మండలాల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులతో సమన్వయం చేసుకొని పార్లమెంట్ ఎన్నికల ప్రచారం మొదలు పెట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాలలో ఉపాధిహామీ కూలీల దగ్గరికి ఇంటింటికి వెళ్లి మన ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ లను గుర్తు చేస్తూ ఇంకా అమలు చేయవలసిన గ్యారెంటీ ల గురించి తెలియజేస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రచారం మొదలు పెట్టాలని సూచించారు. పలు నియోజకవర్గాలలో కాంగ్రెస్ ప్రచారం చేసింది బాన్సువాడ నియోజకవర్గంలోని నసురుల్లాబాద్ మండల్ లోని అన్ని గ్రామాల నుంచి భూత్ ఏజెంట్లతో కలిసి మీటింగ్ నిర్వహించిన మాజీ శాసన సభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి రాబోవు పార్లమెంటు ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అత్యధిక మెజార్టీతో సురేష్ శెట్కార్ ని గెలిపించాలని కోరారు.

# బాన్సువాడలో ఆకు ఫీచర్ కేరళ వైద్యానికి విశేష స్పందన..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగంలో కేరళ నుండి వచ్చిన డాక్టర్ ప్రశాంత్ మన బాన్సువాడ చుట్టుపక్కల గ్రామాల లో ఉన్న బ్యాక్ పెయిన్, మడిమ నొప్పి, మోకాళ్ళ నొప్పులు, బిపి, షుగర్, వంటి దీర్ఘ కాలిగా రోగుల కొరకు ట్రీట్మెంట్ చేయడం జరిగింది. ఇందులో మొదటగా పోచారం భాస్కర్ రెడ్డి , మాజీ డిసిసిబి చైర్మన్ కి చికిత్స చేయడం జరిగింది. ఈ రోజు 100 మంది పేషెంట్లకు ట్రీట్మెంట్ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు ముదిరెడ్డి విట్టల్ రెడ్డి , ఆలయ కోశాధికారి ధనగారి కృష్ణారెడ్డి, మల్లికార్జున్ గురుస్వామి . శ్రీధర్ , హర్షిపల్లి సాయి రెడ్డి , ఉప్పురెడ్డి గురుస్వామి, గురు వినయ్ గురుస్వామి ,. తదితరులు, పాల్గొన్నారు .

# పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకుడు సోత్కు సుదర్శన్ లు తెలిపారు. బుధవారం పట్టణంలోని 24 వార్డులు, 42 పోలింగ్ బూతులలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన 6 గ్యారంటీ పథకాలను ప్రతి ఇంటింటికి ప్రస్తుతం ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పార్టీ అని, పేద ప్రజల కోసం నిరంతరం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలియజేశారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొచ్చారని, అదే స్ఫూర్తితో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో సైతం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తారని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా కాకా వెంకట స్వామి,ఆయన పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలకు ఎంతగానో సేవ చేశారని కొనియాడారు. చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామిని ఎలాగైతే ప్రజలు గెలిపించారో, అదేవిధంగా పెద్దపల్లి ఎంపీ గా గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద భాస్కర్, జిల్లా కార్యదర్శి బత్తుల రమేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేరువట్ల శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు గడ్డం రజిని, మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్, నాయకులు సట్ల రవీందర్, గోగుల రాజయ్య, రాచర్ల రవికుమార్, ఎండి సుకూర్, కనకం రాజు, మహిళా నాయకురాలు రాధ , స్రవంతి, ఆలంశంకర్, మంకు రమేష్, కడలి శ్రీనివాసరావు, భూబత్తుల శ్రీనివాస్, రమేష్, రాజు, క్రాంతి, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే..

## మేడే ఉత్సవంలో పాల్గొన్న ఎక్స్ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ



ప్రపంచ కార్మికుల దినోత్సవం మైన మేడేను బుధవారం నాడు బాన్సువాడ సిపిఐ కార్యాల యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మే డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి విచ్చేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్మికులు సాధించుకున్న చట్టాలు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ రాజ్యంలో సాధించబడ్డాయనిఆయన తెలిపారు.కార్మికుల కోసం మా ప్రభుత్వం అండగా ఉంటుందని, కార్మికుల సమస్యలు ఏవి ఉన్న నా దృష్టికి తీసుకురండి పరిష్కారం చేస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు. ఇండియా కూటమిలో సిపిఐ భాగస్వామ్యం ఉందని, కలిసి పని చేద్దామని ఆయన తెలిపారు. కేంద్రంలోని బిజెపి కార్మికులకు, ప్రజలకు, రైతులకు, వ్యతిరేక విధానాలతో పరిపాలన చేస్తుందని కార్మిక వర్గం గుర్తించాలని ఆయన తెలిపారు. సిపిఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ దు బాస్ రాములు మాట్లాడుతూ ఆనాడు అమెరికాలోని చికాగో నగరంలో 1886సంవత్సరములో కార్మికులు చేసిన వీరోచిత పోరాటంలో అమెరికా దేశం తన పోలీసు బలగాలతో అమానుషంగా కాల్పులు జరిపించిందని ఆయన తెలిపారు. కార్మికుని తడిసిన రక్తం గుడ్డతోనే ఎర్రజెండా పుట్టిందని ఆయన తెలిపారు. కార్మికులు సాధించుకున్న చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తుందని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికలలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించి, ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకురావాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షులు డి. శంకర్, రేణుక, సరోజ, కళ్యాణి, గంగాధర్, ధనుంజయ్, భూమయ్య, ధర్మం చిన్న సాయిలు, గంపల సాయిలు, రాపర్తి సాయిలు, కమ్మరి రాములు, నాగరావు, సుశీల తదితరులు, పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ కూలీల సంఖ్య 200లకు పెంచాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పనికి హాజరైన ప్రతి కూలికి వేజ్ రేట్ 250 రూపాయలకు మించి ఉండే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా 7 రిజిస్టర్లు అప్డేట్ చేయాలని, ఫీల్డ్, కార్యాలయ పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేసుకోవాలని టెక్నికల్ అసిస్టెంట్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. అదేవిధంగా పని ప్రదేశాలలో తప్పనిసరిగా షెడ్ నెట్, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ అదనపు ప్రోగ్రాం అధికారి రజియా, ఈసీ ఐ కుమారస్వామి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పండి

## ఐ.ఎఫ్.టి.యు. వరంగల్ జిల్లా అధ్యక్షులు పసునూరి రాజు

## ఐ.ఎఫ్.టి.యు.ఆధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు

టైమ్స్ఆఫ్ వార్త–ఉమ్మడి వరంగల్ జిల్లా:

దేశంలో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక రక్షణ చట్టాలను, హక్కులను కాలరాస్తున్న కేంద్ర (నరేంద్ర మోడీ) ప్రభుత్వానికి వచ్చే లోకసభ ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని ఐ.ఎఫ్.టి.యు. వరంగల్ జిల్లా అధ్యక్షులు పసునూరి రాజు కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. బుధవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ.ఎఫ్.టి.యు) ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలావరంగల్ చమాన్ సెంటర్, పెట్రోల్ పంపు, శివనగర్ ప్రాంతాల్లో 138వ మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎర్రజెండా ఎగురవేసి, చికాగో అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా పసునూరి రాజు మాట్లాడుతూ... దేశంలోని కార్మిక వర్గానికి రక్షణగా ఉండే 44 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించి వేసిందని, పెట్టుబడిదారుల దోపిడీకి అనుకూలంగా ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచి, కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనాలు చట్టం ప్రకారం జీతాలు ఇవ్వడంలో ఉద్యోగ, ఉపాధి భద్రత కల్పించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. కార్మిక, కర్షకుల సంక్షేమాన్ని గాలికొదిలి, పెట్టుబడిదారులకు భజన చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని వచ్చే లోకసభ ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్, హమాలి, భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్ నాయకులు కంజర్ల బాబు, కుసుమ రమేష్, కుమార్, సురేష్, గణేష్, కిషన్, రవి, కిషోర్, ఐలయ్య, నరసన్న, సాంబయ్య, మైదంపాణి, మోహన్, అమరేందర్, శంకర్, బి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




# ఆదర్శ పాఠశాల విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ(మోడల్)పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా విద్యా శాఖ అధికారి యాదయ్య లు అభినందించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో 10/10 జిపిఎ సాధించిన విద్యార్థులు కే నవదీప్, బి రిషిత వర్మ లను వారు అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కన్నా మందమర్రి ప్రభుత్వ ఆదర్శ పాఠశాల అత్యుత్తమ ఫలితాలు సాధించి, ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు.వచ్చే విద్యా సంవత్సరంలో సైతం మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా రెపరెపలాడిన ఎర్ర జెండా

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో కార్మిక, కర్షక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా 138వ మే డే వేడుకలను ఘనంగా నిర్వహించి,ఎర్ర జెండాను ఎగుర వేయడంతో బుధవారం వాడవాడలా ఎర్ర జెండా రెపరెపలాడింది. సింగరేణి ఏరియాలోని అన్ని గనులు విభాగాలు, కార్మిక వాడలు, కార్మిక సంఘాల కార్యాల యలలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించి, మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికేఎస్) ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయం వద్ద నిర్వహించిన మే డే వేడుకలకు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ముఖ్యఅతిథిగా హాజరై, ఎర్రజెండా ఎగురవేసి,అనంతరం యూనియన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించేలా కృషి చేయాలని, అదేవిధంగా మే 4న మంచిర్యాల పట్టణంలో నిర్వహించు బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ రోడ్ షో ను విజయవంతం చేయాలని బిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకులకు, కార్యకర్తలు సూచించారు.సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఏరియాలోని గనులు విభాగాలలో ఎర్రజెండాను ఎగురవేయగా, పట్టణంలోని యూనియన్ కార్యాలయం వద్ద యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి కార్పొరేట్ చర్చల కమిటీ ప్రతినిధి శైలేంద్ర సత్యనారాయణ అరుణ పతాకాన్ని ఆవిష్కరించగా, మార్కెట్లోని విటి అబ్రహం స్థూపం వద్ద యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి భీమనాథుని సుదర్శన్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో, మార్కెట్ ప్రాంతంలో ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్, యూనియన్ నాయకులు ఎర్రజెండాను ఎగరవేశారు. అదేవిధంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం(సిఐటియు) ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయం,పట్టణంలోని కార్మిక అడ్డాలలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మార్కెట్ ప్రాంతంలో కాంట్రాక్ట్ కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. టిఎన్టియుసి ఆధ్వర్యంలో పట్టణంలోని టిఎన్టియుసి కార్యాలయంలో టిడిపి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు,చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్, టిఎన్టియుసీ రాష్ట్ర నాయకుడు బి సంజయ్ కుమార్ ఎర్రజెండాను ఎగుర వేసి ఘనంగా మే డే ఉత్సవాలు నిర్వహించారు. ఐఎన్టీయూసీ కేంద్ర, బ్రాంచ్ నాయకుల ఆధ్వర్యంలో ఏరియాలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, కార్మిక వర్గాన్ని ఏకం చేసి, ప్రపంచ కార్మికుల స్థితిగతులు మార్చిన కార్మిక వర్గ పోరాటానికి నిదర్శనమే మే డే అని మేడే విశిష్టతను వివరించారు.ఎందరో త్యాగాల, పోరాట ఫలితమే నేడు కార్మికుల హక్కులని పేర్కొంటూ, అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, పండుగలా మే డే ఉత్సవాలు నిర్వహించాలన్నారు.మే డే స్ఫూర్తితో శ్రమదోపిడి వర్గానికి అనుకూలంగా ప్రభుత్వ రంగ సంస్థలను,కార్పోరేటర్లకు అనుకూలంగా కార్మిక చట్టాలను మారుస్తూ, కార్పోరేటర్లకు ఊడిగం చేస్తున్నా పాలకులను గద్దె దించాలని పిలుపునిచ్చారు. కార్మికుల ఏకైక పండుగ మేడే అని, దీనిని సెలవు దినంగా కాకుండా కార్మికులందరూ మే డే ను పండుగగా నిర్వహించినప్పుడే, మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కులు సాధించబడతాయని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిబిజీకేఎస్, ఏఐటియుసి, సిఐటియు,టిఎన్టియుసి,ఐఎన్టియుసి,హెచ్ఎంఎస్, ఐఎఫ్టియు తదితర కార్మిక,కర్షక సంఘాలు నాయకులు,కార్యకర్తలు,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .




# జెడ్పిటిసి సమక్షంలో బిజెపిలో చేరిన యువకులు



టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి రామంపేట్

మెదక్ జిల్లా రామంపేట మండలం ప్రగతి ధర్మరం గ్రామానికి చెందిన యువకులు జడ్పిటిసి పంచాయతీ విజయ్ కుమార్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరికండవ కప్పుకున్నారు. ప్రగతి ధర్మవరం గ్రామానికి చెందిన 50 మంది యువకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దయానంద రెడ్డి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు

# క్రాంతి కిరణ్ ను సన్మానించిన వాకర్ షేర్స్ గ్రూప్ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



ఆలిండియా పబ్లిక్ సెక్టర్ హాకీ జట్టుకు ఎంపికై, ఆ పోటీలో సత్తా చాటి, బహుమతి సాధించిన పట్టణానికి చెందిన శనిగారపు క్రాంతి కిరణ్ ను పట్టణ వాకర్ షేర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం శాలువతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వాకర్ షేర్స్ గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ,సింగరేణి ఏరియాలోని కేకే 5 గనిలో బదిలీ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న క్రాంతి కిరణ్ అథ్లెటిక్స్ పోటీలలో వివిధ విభాగాల్లో సత్తా చాటుతూ, బహుమతులు సాధించి, తను పనిచేస్తున్న సింగరేణి సంస్థ పేరును, పుట్టిన ఊరి పేరును దేశవ్యాప్తంగా చాటు చెపుతున్నారని కొనియాడారు. కోలిండియా జరగబోయే పోటీలకు సైతం క్రాంతి కిరణ్ ఎంపిక అయ్యారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో క్రాంతి కిరణ్ కష్టపడుతూ, మరిన్ని పథకాలు సాధిస్తూ, ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాకర్ షేర్స్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
02-05-2024


# శ్రామికులు కార్మికుల పోరాట ఫలితమే మే డే దినోత్సవం

**ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**
**బి.దత్తు నాయక్**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ఎందరో శ్రామికులు కార్మికుల పోరాటాల ఫలితంగానే నేడు మనం మేడే వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామని, శ్రమజీవుల కష్టానికి సరైన ప్రతిఫలం దక్కినప్పుడే మే డే దినోత్సవానికి సార్ధకత ఏర్పడుతుందని ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. దత్తు నాయక్ అన్నారు. 138వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని (మేడే) పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం కేంద్రం, తుక్కుగూడ మున్సిపాలిటీ, మంకల్ పారిశ్రామిక వాడ, ఫ్యాబ్సిటీ, హార్డ్వేర్ పార్క్ ప్రాంతాల్లో వైట్ క్లిప్ టీ కాంట్రాక్ట్స్ వర్కర్స్ యూనియన్,ట్రిబ్రేవాలా ఎలక్ట్రానిక్ ఎంప్లాయిస్ యూనియన్, జెన్ టెక్నాలజీ ఎకనాలజీ ఎంప్లాయిస్ యూనియన్, ఆటో డ్రైవర్ యూనియన్, ఆర్ఎంసి డ్రైవర్ యూనియన్, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండావిష్కరణ, ప్రదర్శన, బైక్, ఆటో ర్యాలీ నిర్వహించి అనంతరం కార్మికుల తో సహపంక్తి భోజనాలు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్ మాట్లాడుతూ 24 గంటల పని వేళలను ఎనిమిది గంటలకు కుదించుకున్న ఘనత కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పైన తీవ్రమైన నిర్బంధం విధించిందని, కార్మికులను బానిసలుగా మార్చే చట్టాలను తీసుకువచ్చి కార్మికుల హక్కులకు సంకెళ్లు కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం ఊడిగం చేస్తూదేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను అధికారులు బడా కార్పొరేట్ వాళ్లకు అప్పగించి వారి సేవలో తరిస్తుందని ఎద్దేవ చేశారు. కేంద్రంలోని మతతత్వ బిజెపి పార్టీని బొంద పెట్టేందుకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కార్మికులు స్వాతంత్రం రాక ముందే బ్రిటిష్ కాలంలోనే 44 చట్టాలను పోరాడి సాధించుకున్నారని మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెట్టుబడిదారికి తలొగ్గి నాలుగు కోడ్ లు తీసుకొచ్చి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మోడీ వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని, వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై పెనుబారం మోపారని విమర్శించారు. పేదవాడు ఇంకా పేదవాడుగా మారిపోయాడని ధనవంతులు ఇంకా ధనవం తులుగా మారిపోయారని ఆదాని అంబానీ ఆస్తులు కొన్ని వం దల రెట్లు పెరిగిపోయాయని మోడీ ప్రభుత్వం బడా బాబులు బ్యాంకుల నుండి తీసుకున్న లక్షల కోట్లరూపాయలను మాఫీ చేసిందని అదేవిధంగా రోజురోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని పేదరికం నాలుగు శాతం పెరిగిందని అన్నారు. తుక్కుగూడ మంకాల, ఫ్యాబ్సిటీ హార్డ్వేర్ పారిశ్రామిక ప్రాంతాల లో ఈఎస్ఐ డిస్పెన్సరీ సెంటరు కార్మిక కార్యాలయం ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షుడు పి దేవేందర్ గౌడ్, వైట్ క్లిప్పు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్ యాదగిరి, జోసెఫ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ బి సురేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చంద్రశేఖర్, భాస్కర్, గోపాల్, టిబ్రీ వాలా ఎలక్ట్రానిక్ ఎంప్లాయిస్ యూనియన్ రాజు, రంగ రాజు భారతి కల్పన కిషోర్ సాయి బంగారయ్య సురేష్ శ్రీనివాస్ 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారాయణపురం పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే డే కార్మిక దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద పద్మశాలి చేనేత కార్మికుల కార్మికుల జెండా ఎగరవేశారు. పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు చెరిపెల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ చేనేత కార్మికులు తాము చేసిన చేనేత ఉత్పత్తులు అమ్ముడుపోవడం లేదని దీనివల్ల చేనేత కార్మికులకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని,కరోనా నుండి ఇప్పటివరకు చేనేత కార్మికులు చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని,ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులంతా కలిసి పని చేసిన తినడానికి తిండి కూడా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరారు.కార్యక్రమంలో విడం సాయి కిషోర్,సింగం కృష్ణ,దోర్నాల కృష్ణ,గంజి అంజయ్య, సింగం భాస్కర్,దోర్నాల సత్యనారాయణ,విడం వెంకటేశం,గుర్రం సత్యనారాయణ, మేకనీ రామకృష్ణ,సురపల్లి శ్రీనివాస్, కర్నాటి నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లిలో డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు కృషి చేస్తా

**చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

శంకర్‌పల్లి మండల కేంద్రంలో డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు కృషి చేస్తానని చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా రంజిత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మొదటగా పట్టణ పరిధిలోని విఠలేశ్వర, పోచమ్మ ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఇంద్రారెడ్డి చౌరస్తా నుండి పట్టణ పురవీధుల గుండా రోడ్ షో నిర్వహించి ప్రజలను ఒక్కొక్కరిని పలకరించి ఓట్లను అడిగారు. మనీ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సభలో రంజిత్ రెడ్డి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. బ్యాంకులను జాతీయం చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. పేద కుటుంబాలలో వెలుగు నింపి ఆర్థికంగా బలోపేతం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రంజిత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గృహలక్ష్మి కింద 2500 మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఇంద్రారెడ్డి ప్రధాన చౌరస్తా నుండి ఫతేపూర్ ఫ్లైఓవర్ వరకు రోడ్డుకు మరమ్మత్తులు చేయిస్తానని హామీ ఇచ్చారు. చేవెళ్ల ఎంపీగా నన్ను గెలిపిస్తే మీ నియోజకవర్గంలో సేవకునిగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యుడు సత్యనారాయణ రెడ్డి, పిసిసి సెక్రెటరీ ఉదయ మోహన్ రెడ్డి, మండల, మున్సిపల్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ప్రకాష్ గుప్త, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నసిరుద్దీన్, మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్లు శ్రీనాథ్ గౌడ్, చంద్రమౌళి, లావణ్య శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మమ్మ రాంరెడ్డి, నాయకులు సున్నపు వసంతం, వెంకట్ రెడ్డి, పెంటా రెడ్డి, శివ యాదవ్, మాజీ సర్పంచ్ శ్రీధర్, కాశెట్టి మోహన్, ప్రశాంత్ కుమార్, ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్ ముదిరాజ్, మహబూబ్ హుస్సేన్, రాజు గౌడ్, యాదయ్య గౌడ్, ఎజాస్, రామచందర్, శ్రీశైలం, శంకర్, రఘునందన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మాదిరెడ్డి సమ్మిరెడ్డి, ముప్పిడి వెంకట్ రెడ్డి, నారాల విజయపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, మల్లికార్జున్, చేవెళ్ల బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమ్య రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు నాగమణి, ప్రత్యూష, పుష్పమ్మ, సుశీల, మహమ్మద్ అలియా ఆసిఫ్, అమృత, మున్సిపల్ మండల నాయకులు పాల్గొన్నారు.

# ఎర్రజెండా సాక్షిగా కార్మిక హక్కులకై కొట్లాడుదాం





**సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి, ఇఫ్ట్ ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణలు**

**సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

ప్రపంచ కార్మికులారా ఏకంకండి అంటూ 138వ మేడే సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ చంద్ర పుల్లా రెడ్డి విజ్ఞాన కేంద్రంలోని పార్టీ దిమ్మే పై సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, మాదిన్ మసీద్ వద్ద ఐ ఎఫ్ టి యు దిమ్మే పై జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, రిజిస్ట్రేషన్ ఆఫీస్ వద్ద పార్టీ దిమ్మే పై సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి సూర్యాపేట టౌన్ కార్యదర్శి పోలెబోయిన కిరణ్, ఐ ఎఫ్ టీ యు ఆధ్వర్యంలో సాయి పటేల్ షాప్ వద్ద జలగం వెంకన్న, రాఘవేంద్ర షాప్ వద్దఉగ్గం శేఖర్, కొత్త బస్ స్టాప్ వద్ద నజీర్ లు జెండా ఆవిష్కరణలు చేశారు. అనంతరం సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ మాటలాడుతూ సామ్రాజ్య వాదం పెట్టుబడి దారిదేశమైన అమెరికా లోనే ఈ ఎర్రజెండా పుట్టిందని ఆనాడే కార్మికుల హక్కుల కోసం పని దినాల కోసం హీరోచితమైన పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను సాధించిందని వారన్నారు. నాడు అమరవీరుల సాక్షిగా సాధించుకున్న కార్మిక హక్కులను నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం హిందూ పాసింజం పేరుతో నాలుగు లేబరు చట్టాలను తీసుకువచ్చి కార్మిక హక్కులని కాలరాస్తూ బానిస సమాజంలోకి నెట్టి వేస్తుందని కార్మికుల సంక్షేమం కోసం పనిచేయాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు జేబు సంస్థలు గా మారాయని వారన్నారు.

నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇప్పటికే మళ్ళీ అధికారంలోకొస్తే రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుధర్మ శాస్త్రాన్ని తీసుకొస్తామని కార్మిక హక్కులు ఉండవని నూతన చట్టాలు అమలులోకి వస్తాయని బహిరంగంగా ప్రకటిస్తూ ఎన్నికలు అంటే ఇక ఒకే ఎలక్షన్స్ ఉంటాయని ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తూ పాలన కొనసాగిస్తున్నారని వారు అన్నారు కాపాడుకునే విధంగా ఉండాలని ఆస్ఫూర్తితో మనందరం పనిచేయాల్సిన బాధ్యత ఉందని వారి సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో సుభాని, పుప్పాల వీరన్న, బండి రవి, దండి ప్రవీణ్, జానయ్య, పెద్దింటి అశోక్ రెడ్డి, మందడి శ్రీధర్, గజ్జల మల్లా రెడ్డి, బాణాల వినోద్ రెడ్డి, సాయబు హుసేన్, బొడ్డు ముత్తయ్య, జయరాజు, అర్జున్, పిడమర్తి భరత్, రహీం, దుర్గయ్య, శ్రవణ్, నిమ్మల హరి ప్రసాద్, గుంటి మురళి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే కార్మిక దినోత్సవం ఐఎన్ టియుసి జెండా ఆవిష్కరణ




టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా నారాయణపూర్ మండల కేంద్రంలో ఐఎన్ టియుసి మండల అధ్యక్షుడు రాచకొండ లింగస్వామి ఐఎన్ టియుసి జెండా ఆవిష్కరణ చెయడం జరిగింది. ఈ సంధర్బంగా పలువురు నాయకులు మాట్లాడుతు చికాగో నగరం లో జరిగిన నాటి విషయాలు గుర్తు చేసుకున్నారు. ఎన్నొ పోరాటాల ఫలితమే ఈరోజు 8 గంటల పని వేళలను సాధించుకున్నామని ఇంక కొన్నీ సంస్థలో 12 గంటలు కార్మికులతో శ్రమ చెపిస్తు వారి శ్రమలు దోచుకుంటున్నారని అన్నారు.

ఈకార్యక్రమంలో ఐఎన్ టి యుసి జిల్లా ఉపాధ్యక్షులు కరంటోతు ప్రజ్ఞా నాయక్,రాజీవ్ చౌటుప్పల్ డివిజన్ ఉపాధ్యక్షుడు నక్క రమేష్,రాజీవ్ గాంధీ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పూలమోని శంకర్, మండల ప్రధాన కార్యదర్శి సుక్క శ్రీను,కంకణాల గూడెం అధ్యక్షుడు సిరిపంగి గోపాల్,చిమిర్యాల అధ్యక్షుడు దౌల గణేష్, చిర్రగోని మహేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుల బాలకృష్ణ,పట్టణ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి,ఉప్పల లింగస్వామి,రత్తిపల్లి యాదయ్య, మినుగు గోపాల్,ఎస్టి సెల్ మండలనాయకులు రాజు నాయక్,జక్కలి యాదయ్య,ఎండీ ముసాఖాన్,నయామ్ షరీఫ్, గునిగంటి రాజు,ఏపురి వీరయ్య,తధితరులు పల్గొన్నారు.

# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో వివిధ పార్టీ నుండి చిలువేరు అంజయ్య (పాల అంజయ్య)రాపర్తి శ్రీను,చిలువేరు అంజయ్య,చిలువేరు గాలయ్య,మేర కిష్టయ్య,కడారి రమేష్,లు చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలవడం ఖాయామని కాంగ్రెస్ పార్టీతోనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి,కత్తుల లక్ష్మయ్య,కత్తుల హరికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద ఫాసిస్టు బిజెపిని ఓడించండి

### సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఇఫ్టూ ఆధ్వర్యంలో ఘనంగా మేడే

టైమ్స్ ఆఫ్ వార్త – జాజిరెడ్డిగూడెం



మేడే పోరాట స్ఫూర్తితో మతోన్మాద బీజేపీ ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు,కర్షకులు పోరాటాలను తీవ్రం చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, ఎస్ డి ఎల్ సి నాయకులు పోలే బోయిన పెద్ద లింగయ్య అన్నారు. 138వ మేడే సందర్భంగా జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో,కొమ్మాల గ్రామంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి పార్టీ దిమ్మెల పై జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్,జాజిరెడ్డిగూడెం గ్రామ కార్యదర్శి వాడకల భయన్న జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలను దోపిడీ చేసి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్న మతోన్మాద ఫాసిస్టు బిజెపిని ఓడించాలని అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు కోడులుగా తెచ్చి శ్రామిక వర్గ హక్కులకు బిజెపి కేంద్ర ప్రభుత్వం మరణ శాసనం రాసింది అని అన్నారు. కార్మికుల సంక్షేమ హక్కులకు రక్షణ లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది సంవత్సరాలుగా కలిసిమెలిసి భిన్న మతాల ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీస్తూ శ్రమజీవుల ఐక్యతపై దాడి చేస్తుంది. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి. బీడీ కార్మికులకు కనీస వేతనం జీవో నిర్ణయించాలి. నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయకుండా ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలి. హమాలి. మూడు రంగా కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలి. సింగరేణి, మున్సిపల్, జిపి, విద్యుత్, మిషన్ భగీరథ తదితర రంగాల కార్మికులను పర్మినెంట్ చేయాలిని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వంటి కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి ఎల్ సి సబ్ డివిజన్ కార్యదర్శి లు బొడ్డు శంకర్,కే సైదులు, పివైఎల్ జిల్లా నాయకులు పోలెబోయిన మధుకర్, మాదగాని కృష్ణ,గొడుగు అంజయ్య,చెనగాని రాములు, వీరేష్,కోటమర్తి వెంకన్న, పెరబోయిన అవిలయ్య, మాదగాని రమేష్,ధర్మాజీ, నర్సన్న,వీరన్న,మద్ది శ్రీను,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త – జాజిరెడ్డిగూడెం

మే డే ను పురస్కరించుకొని మండల కేంద్రంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జెండాను ఆవిష్కరించి ఘనంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యదర్శి వజ్జే శ్రీనివాస్ జండాను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ,ఆటో యూనియన్,హమాలీ కార్మిక సంఘాలు అధ్యక్షులు సాయిని కృష్ణ,ఎలక్ట్రిక్ యూనియన్ అధ్యక్షులు భైరబోయిన భూమయ్య,బైక్ మెకానిక్ వివిధ యూనియన్ సంఘాల ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్షులు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న,శ్రీనివాస్,శ్రీకాంత్, చెన్నబోయిన వీరయ్య, కుప్పోజు యాదగిరి,సంపత్,వెంకన్న,పనస, భద్రయ్య,సూరి,యాదగిరి, వీరస్వామి,కనుక నరయ్య, భైరబోయిన రాంబాబు,కోమారి మహేష్,దాసరి స్వామి,మామిడి సురేష్,మామిడి సైదులు,కొమరి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన సింగిల్ విండో చైర్మన్ ప్రభాకర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల:-



మండల సింగిల్ విండో చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ సాల్వాజి ప్రభాకర్ రావు బిఆర్ఎస్ పార్టీని వీడి, బుధవారం మంచిర్యాల పట్టణంలోని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ప్రభాకర్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ప్రజలకు ఎంతగానో మేలు చేస్తాయని తెలిపారు. కాకా వెంకటస్వామి కుటుంబం నిరంతరం సేవ చేయడమే లక్ష్యంగా జీవిస్తున్నారని, వారు అధికారంలో ఉన్నా లేకున్నా నిత్యం పేద ప్రజలకు సేవ చేస్తున్నారని కొనియాడారు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు మంచినీరు సరఫరా చేస్తున్నారని, అదేవిధంగా ట్యాంకర్లు, మోటర్లు, పాఠశాల బెంచీలు అందించడం తదితర ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. కాకా తనయుడు వివేక్ వెంకటస్వామి చెన్నూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం నియోజవర్గం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని తెలిపారు. అదేవిధంగా ఆయన మనవడు గడ్డ వంశీకృష్ణ పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకులు సోత్కు సుదర్శన్, నాయకులు బత్తుల రమేష్, మండ భాస్కర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేరువట్ల శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు గడ్డం రజిని, మైనార్టీ పట్టణ అధ్యక్షుల అధ్యక్షుడు ఎండి జమీల్, నాయకులు గోగుల రాజయ్య, సట్ల రవీందర్, రాచర్ల రవికుమార్, ఎండి సుకూర్, కనకం రాజు, వడ్లూరు సునీల్ కుమార్, విజయ్, మహిళా నాయకుల రాధ, స్రవంతి, ఆలం శంకర్, మంకు రమేష్, కడలి శ్రీనివాస్ రావు, పిండి ఐలయ్య, రమేష్, రాజు, క్రాంతి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సోమయ్య సేవలు మరువలేనివి

### టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు రామ్ కిషన్

టైమ్స్ఆఫ్ వార్త – వరంగల్ జిల్లా:



వరంగల్ పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ, పదవీ విరమణ పొందిన సోమయ్యని టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు రామ్ కిషన్, జిల్లా బృందంతో కలిసి శాలువా, బొకేలతో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.... సోమయ్య తన 30 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో చిన్న స్థాయి నుండి ఉద్యోగ ప్రస్థానం మొదలుపెట్టి అంచలంచెలుగా ఎదిగి, నేడు సీనియర్ అసిస్టెంట్ గా పదవీ విరమణ పొందడం చాలా అభినందనీయమని అన్నారు. తన ఉద్యోగానికి, సంఘానికి సోమయ్య చేసిన సేవలను కొనియాడారు. ఆయన శేష జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో గడపాలని కోరారు. పాఠశాల విద్య సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.... సోమయ్య ఉద్యోగం పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా కార్యదర్శి గాదే వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, కేంద్ర సంఘ కార్యదర్శి వేముల వెంకన్న, జిల్లా బాధ్యులు గద్దల రాజు, మధు, గణేష్, భరత్, వరంగల్ టీఎన్జీవోస్ ఎడ్యుకేషన్ ఫోరం ప్రెసిడెంట్ శ్రీనివాస్, ప్రాంతీయ పాఠశాల విద్య కార్యాలయ ఏడి రంగయ్య నాయుడు, కార్యాలయ సిబ్బంది, సంఘ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన శంకర్‌పల్లి వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి




టైమ్స్ఆఫ్ వార్త – శంకర్‌పల్లి:

శంకర్‌పల్లి మండల వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి బుధవారం చేవెళ్ల నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి బీమ్ భరత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైస్ ఎంపీపీతో పాటు పర్వేద సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్, ఆలంఖాన్ గూడ సర్పంచ్ మౌనిక నరేందర్ రెడ్డి, దొంతాన్ పల్లి అశ్విని సుధాకర్, మిర్జాగూడ సర్పంచి రవీందర్ గౌడ్, పర్వేద ఎంపిటిసి వెంకటరెడ్డి, అంతప్పగూడ మాజీ ఎంపీటీసీ దశరథ్, మాజీ ఎంపీపీ నర్సింలు మరియు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ రంజిత్ రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. వైస్ ఎంపీపీ ప్రవళిక వెంకట్ రెడ్డి, సర్పంచులు మాట్లాడుతూ రంజిత్ రెడ్డి విజయానికి కృషి చేస్తామని వారన్నారు. కార్యక్రమంలో అవినాష్, జైపాల్ రెడ్డి, నవాజ్, పెంటయ్య, చిలకయ్య, కిష్టయ్య, మొగులయ్య, మల్లేష్, బీరయ్య, సోమలింగం గౌడ్, సురేష్, షరీఫ్, రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## దోచుకున్న దాచుకున్న సొమ్మంతా బయటపెడతాం

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి



ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నాడు తుంగతుర్తి మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కమిషన్ల కోసమే కాళేశ్వరాన్ని కట్టారని మండిపడ్డారు, అందులో లక్షల కోట్లు మింగారని అన్నారు, 10 సంవత్సరాలలో కెసిఆర్ పాలనలో ప్రభుత్వం రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు,చేసిన పాపాలన్నీ ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయని ఎద్దేవా చేశారు, కవిత లిక్కర్ కేసులో అడ్డంగా దొరికి జైల్లో ఊచలు లెక్కబెడుతుందన్నారు, ఈ ఏడాది బతుకమ్మ జైల్లోనే ఆడుతుందన్నారు,శ్రీరాంసాగర్ రెండవ దశ కాంగ్రెస్ పార్టీ తేస్తే సిగ్గు లేకుండా తామే తెచ్చామని ఆ పార్టీ నేతలు చెప్పుకోవటం సిగ్గుచేటు అన్నారు. బిజెపి పతనానికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఎమ్మెల్యే మందుల సామిల్ మాట్లాడుతూ ఈ తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ కు తిరుగులేదని అన్నారు. లక్ష మెజారిటీ రావడం ఖాయమని చెప్పారు. బిజెపి టిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మరు. స్థానికుడైన చామల కిరణ్ కుమార్ రెడ్డి,ని ఎన్నికల్లో తనను ఆదరిస్తే ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చెవిటి వెంకన్న యాదవ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు,రాష్ట్ర నాయకురాలు బాలలక్ష్మి, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ గుడిపాటి నరసయ్య, మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, నాయకులు పెండింగ్ రామ్మూర్తి,పులి సత్తెమ్మ,కొండరాజు,పెదబోయిన అజయ్, అక్కెనపల్లి రాములు, రాంబాబు, గంగరాజు, మాచర్ల అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## వందకు వందశాతం ఫలితాలు సాధించిన జెడ్.పి.హెచ్.ఎస్ చిన్నగూడూరు విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



స్థానిక చిన్న గూడూరు మంగళవారం రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో జడ్.పి.హెచ్.ఎస్ చిన్నగూడూరు విద్యార్థులు 100% ఫలితాలు సాధించిన సందర్భంగా 9.0 పైన జిపిఏ 14మంది, 8.0 పైన జిపిఏ 11 మంది, 7.0 పైన జిపిఏ 11 మంది, 6.0 పైన జిపిఏ 5 మంది సాధించిన పాఠశాల విద్యార్థిని, విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ఎన్.రవికుమార్, బుధవారం పాఠశాలలో అభినందించి,వారు మునుముందు ఉత్తమమైన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మంచి ఫలితాలు సాధించిన స్థానిక విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా 9.5 జీ.పీ.ఏ సాధించిన విద్యార్థులు దురుసోజు అక్షయ్ కుమార్, దాసరి జస్వంతి, చెక్కల రాజేష్,బానోత్ దుర్గాప్రసాద్ లను పదో తరగతి ప్రత్యేక బోధన చేసిన ఉపాధ్యాయులు ఎం.ఏ రెహమాన్, నాగేశ్వరరావు,సతీష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, రేణుకాదేవి,కొలిపాక శ్రీనివాస్,సౌరం సోనీలు అభినందించారు.

## 4వ వార్డ్ లో పర్యటించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు ఇస్లాంపుర లో బుధవారం పర్యటించి సమస్యలపై స్థానికులతో మాట్లాడి, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్ళను పరిశీలించిన మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి . ఆయన వెంట ఉన్న మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, కామారెడ్డి జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు డి. అంజిరెడ్డి, సొసైటీ చైర్మన్ ఎర్వల కృష్ణారెడ్డి, ప్రజాప్రతినిధులు, పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, నాయకులు ఎజాజ్, బాబా, హకీం, వెంకటేశ్, నార్ల ఉదయ్, స్థానికులు, తదితరులు, ఉన్నారు.

## మారుతీ కుటుంబాన్ని పరామర్శించిన బీబీ పాటిల్ తనయుడు అభిషేక్ పాటిల్..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం బీసీ మోర్చా అధ్యక్షుడు పెంట మారుతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో బుధవారం బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ తనయుడు అభిషేక్ పాటిల్ మారుతి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని, అధైర్య పడవద్దని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి బాన్సువాడ అసెంబ్లీ కన్వీనర్ గుడిగుడ్ల శ్రీనివాస్ గుప్తా, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మక్కయ్య, బిజెపి మండల అధ్యక్షుడు సాయికిరణ్, నాయకులు గంగాధర్, ప్రణయ్, తదితరులు, పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల పనితీరుపై అఖిలపక్ష నాయకులతో ఎన్నికల అధికారుల సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఈనెల 13 నిర్వహిస్తున్న సందర్భంగా అఖిలపక్ష నాయకులతో బుధవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఓటర్ సిప్ల పంపిణీ, ఓటర్ల జాబితా, ఈవీఎంల పనితీరు, ఇతరత్రా అంశాలపై చర్చించడం జరిగింది. మే 13న ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు. ఎన్నికల పోలింగ్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహాయ సహకారాలు అందించాలని కోరారు%శ్రీశ్రీ% ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని ఎన్నికల అధికారి బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ముఖ్య నాయకులతో పాటు ఎన్నికల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
02-05-2024



# ఎడపల్లి మండలంలో ఘనంగా కార్మిక దినోత్సవం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం అఖిల భారత రైతు కూలి సంఘం,సీపీఎం, సిఐటియూ ఆధ్వర్యంలో ఎడపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మేడేను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండలకేంద్రంలోని రైతు కూలి సంఘం కార్యాలయం ఎదుట,జంలం గ్రామంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ జండాను ఎగురవేసి కార్మిక పోరాటం లో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ...అమెరికాలోని షికాగోలో 1886లో మే1 న ప్రారంభించిన కార్మిక పోరాటంలో చాలామంది కార్మికులు పోలీసుల కాల్పుల్లో మరణించారని అన్నారు. ఈ పోరాటం జరిగి 135సంవత్సరాలు గడుస్తుందని ఆ ఘటనలో మృతి చెందిన కార్మికుల గుర్తుగా మేడేను నిర్వహించుకోవడం జరుగుతున్నదన్నారు.ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణలో ప్రభుత్వం కార్మికుల శ్రేయస్సును పట్టనుంచుకోవడం లేదన్నారు. ప్రభుత్వాలు దేశాన్ని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని,కార్మికుల,కర్షకుల హక్కుల సాధనకు పోరాటమొక్కటే మార్గమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కార్మిక నాయకులు, నారాయణ, సుదర్శన్,గంగమణి, కాశిగాల లింగవ్వ,ఎల్లయ్య రాధ,చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి మలుపు రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు

## ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి ప్రచారానికి అపూర్వ స్పందన

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



మల్కాజ్ గిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉన్నదని, రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుతోనే మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఎల్బీనగర్ నియోజకవర్గం లోని చంపాపేట్ లో పార్టీ శ్రేణులతో కలసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాగిడి లక్ష్మారెడ్డి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారని రాజకీయాల్లో మచ్చలేని మనిషిగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని టిఆర్ఎస్ పార్టీ హయాంలోని తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. ప్రచార కార్యక్రమంలో మహిళలు వృద్ధులు యువకుల నుండి ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ప్రచారానికి అపూర్వస్పందన లభించింది.

# ఎన్నికల ప్రచార సభ స్థలం పరిశీలన



టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె రేపు ఉదయం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సభ ఉ ంటుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రం లో సభా స్థలం పరిశీలించిన ఆయన మాట్లాడుతూ యం పి అభ్యర్థి కుందూరు రఘు వీర్ రెడ్డి రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర మాజీ మంత్రి కుందూరు జానరెడ్డి కోదాడ శాసన సభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రచార సభలో పాల్గొంటారని మండల పరిధిలోని ప్రతి గ్రామానికి చెందిన ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రచార సభలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో జడ్పీ టిసి పందిళ్ళ పల్లి పుల్లారావు మండల సీనియర్ నాయకులు సామ చిన్న వెంకట్ రెడ్డి సామ రామిరెడ్డి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న హనుమ రెడ్డి తదతరులు పాల్గొన్నారు

# బాలానగర్‌లో ఘనంగా మేడే ఉత్సవాలు..

## ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం

## సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలలో పలు బస్తీల్లో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోర్టు లను తెచ్చి బడా కార్పొరేట్ యాజమాన్యాలకు కొమ్ము కాస్తూ శ్రమ దోపిడీ దొంగలకు అండగా ఉంటున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే 'మే డే' అమరవీరులకు నిజమైన నివాళి అన్నారు. దేశంలో నిరుద్యోగం ఎప్పుడు లేనట్లు పెరిగిందని, వారి ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారమే కాదు కరోన కాలంలో పీఎం నిధి ఫండ్ లక్షల కోట్లు మాయం చేశారు. దేశం మొత్తం ఆర్థిక ఇబ్బందులు పడుతుంటే కోట్లు మాయం చేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ రంగ సంస్థలకు బడా కార్పొరేట్ సంస్థలకు అమ్మేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యానికి బీజేపీతో ప్రమాదం వచ్చేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటనర్సయ్య, శ్రీధర్, రాజులు, పి. శంకర్, చైతన్యరెడ్డి, నగేష్ సతీష్, సుగుణ, ఆనంద్, స్వామి, భాష, లేజర్, జగన్, మోహన్ రావు, మల్లేష్, లక్ష్మి, హరిదాస్, సుధాకర్, సునీల్, రాములు తదితరులు పాల్గొన్నారు...

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

అబ్దుల్లాపూర్ మెట్టు మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర్ హరిసింగ్ నాయక్ ఆధ్వర్యంలో 138 మేడే ఉత్సవాలను గ్రామ గ్రామాన 12 శాఖలలో కార్మిక సంఘం పార్టీ జెండాలను ఎగురవేసి అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, సిపిఐ కౌన్సిలర్ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగ ఫలితంగా ఏర్పడ్డ మేడే ను స్ఫూర్తిగా తీసుకొని సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ వర్గానికి వ్యతిరేకంగా పోరాడాలని దేశవ్యాప్త సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి భారతీయుడు ఓటింగ్ లో పాల్గొని మతోన్మాదానికి దోపిడి వర్గానికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఓటును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల కార్యవర్గ సభ్యులు పొన్నాల యాదగిరి, కేతరాజు నరసింహ,దాసరి ప్రసాద్, దిగోజు వేణుగోపాల్ చారీ,ఏషాల నరసింహ, నారాయణరెడ్డి,నారాయణ, డౌల రాములు, ఆమనగంటి వెంకన్న, పుల్లయ్య,ఈశ్వరయ్య,జెట్టి కాసి,శ్రీకాంత్,శ్రీనివాస్ సాగర్ నిరంజన్,మహేందర్,సైదులు ముదిరాజ్, మధు నర్సింహా,ప్రజానాట్యమండలి కళాకారులు రాము,శేఖర్, గణేష్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీలో మేడే కార్మికులకు పండ్లు పంపిణి చేసిన యువనేత రామకృష్ణ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ అనిల్ రెడ్డితో కలిసి కార్మిక సోదరులకు పండ్లను పంచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ ఈ ప్రపంచంలో కష్టపడే ప్రతివారూ కార్మికులే. శ్రమించే ప్రతివారూ శ్రామికులే. అందరూ అందమైన భవిష్యత్తును నిర్మించేందుకే రెక్కలు ముక్కలు చేసుకుంటూ పని చేస్తున్న కార్మికులందరికి మే డే శుభాకాంక్షలు తెలియచేసారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని అన్నారు. కార్యక్రమంలో కొంపల్లి శ్రీను కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం

## జిహెచ్ఎంసి కార్మికులను సన్మానించిన జనసేన ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గంలోని 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ వద్ద జీహెచ్ఎం సి కార్మికులకు శాలువా వేసి సన్మానించి అనంతరము అల్పాహారము అందించినారు . హక్కుల కోసం పోరాడిన కార్మికుల విజయ గీతిక..శ్రమజీవుల సంఘటిత శక్తికి ప్రతీక మేడే కార్మిక సోదర సోదరిమణులకు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రజల శ్రమను రోజులకొద్దీ దోచుకున్న సమయంలో మేము మనుషులమే మా శక్తికి కూడా పరిమితులు ఉంటాయని.ఈ చాకిరి మేము చేయలేమని పనిముట్లు క్రింద పడేసి 8 గంటల పని దినం కోసం పోరాటాలు చేశారని, చివరకు ప్రాణాలు సైతం తృణప్రాయంగా త్యాజించడం కార్మిక వర్గ పోరాటానికి నిదర్శనమని.1923 లో మొదటి సారిగా భారత దేశంలో మేడే పాటించడం జరిగినదని , దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించే కార్మికులే ఈ దేశానికి పట్టుకొమ్మలని , తమ కష్టముతో సమాజ సంపదను పెంచేది కార్మికులేనని , శ్రామికులు తమ హక్కులను సాధించుకున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో కూకట్పల్లి జనసేన పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కొల్లా శంకర్, డివిజన్ ప్రెసిడెంట్ కలిగినడి ప్రసాద్, అంజి , పులగం సుబ్బు , సత్య సాయి , గుణ శేఖర్ , నవీన్ , మోటిపల్లి శివ ,మారుతి , చిన్నందేవ సహాయం తదితరులు పాల్గొన్నారు..

# భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి కోసం క్యామ మల్లేష్ ను గెలిపించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి కోసం టిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) పార్లమెంట్ నియోజకవర్గం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ ముఖ్య నాయకులు పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రచార కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ డోర్ టు డోర్ ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై జాజిరెడ్డిగూడెం మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శిగ నసీర్ గౌడ్ ఆధ్వర్యంలో జాజిరెడ్డిగూడెం గ్రామంలో డోర్ టు డోర్ క్యాంపెనింగ్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి కార్యకర్త చురుగ్గా ప్రచార కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు దాసరి సోమయ్య,సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింగ కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నోముల నరేష్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంట జయంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకారం శ్రీనివాస్, దాసరి బాబురావు, పోలెబోయిన యాదయ్య, మామిడి నాగరాజు,వల్లాల కాజా, ఎల్లమ్మకంటి యాదగిరి,నర్సింగ సమ్మయ్య, మాదగాని విక్రం, పసుపులేటి సందీప్,నిమ్మల కుమార్,మామిడి విజయకుమార్, బోయపల్లి బద్రి,మండల ప్రవీణ్, నోముల కాజా,బూడిద అశోక్, బండారి గిరిబాబు,దేవరకొండ సందీప్, సర్దార్,దాసరి నర్సయ్య, శీను,హరికృష్ణ,సాయి,ఉపేందర్, సురేష్,కిరణ్,రమేష్,నరేష్,గణేష్, మహేష్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోకి వనస్థలిపురం కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధి వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రావుల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలను ఎంతగానో ఆకర్షిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని భావించి తాను కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందని, వనస్థలిపురం డివిజన్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తాను తన వంతు కృషి చేస్తానన్నారు. తోనే ప్రజా సంక్షేమ మని,ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్,తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,పార్టీ నేతలు ముద్దగొని రామ్మోహన్ గౌడ్, యూత్ నాయకులు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో వంద స్కూళ్లకు ఒకేసారి బాంబు బెదిరింపులు

**న్యూఢిల్లీ** :ఢిల్లీ ఎన్‌సిఆర్ ఏరియాలో బుధవారం దాదాపు 100 స్కూళ్లకు ఒకేసారి ఈమెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. దాంతో అప్రమత్తమైన స్కూల్ యాజమాన్యాలు వెంటనే పోలీస్‌లకు సమాచారం అందించారు. ముందు జాగ్రత్త చర్యగా పాఠశాలలను ఖాళీ చేయించారు. అనేక ప్రైవేట్ స్కూళ్లకు కూడా బెదిరింపులు వచ్చాయి. బాంబ్ స్కాడ్‌తో పోలీస్‌లు స్కూళ్లలో తనిఖీలు జరిపారు. చివరకు అవి నకిలీ బెదిరింపులే అని ఆందోళన చెందవలసిన పనిలేదని హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది. అన్ని స్కూళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేయడమైందని, ఎలాంటి అనుమానాస్పద వస్తువులు, పేలుడు పదార్థాలు లభించలేదని ఢిల్లీ పోలీస్‌లు తెలియజేశారు. ప్రజలు ఆందోళన చెందకుండా , ప్రశాంతంగా ఉండాలని అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శివహరి మీనా కోరారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
02-05-2024


# ఓటమి భయంతో
# అరూరి చిల్లర మాటలు....

- **ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి**



టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:
అరూరి రమేష్ ఓటమి భయంతో చిల్లర మాటలు మాట్లాడుతూ పార్లమెంట్ అభివృద్ధిని మరిచి, వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఏబీఎస్ గార్డెన్ లో వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన బూత్ కమీటీ సభ్యుల సమావేశంలో మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరితో కలసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ... అవినీతి, అక్రమాలు, అకృత్యాలు, భూ కబ్జాల ఆరూరికి ప్రజలు మరోసారి బుద్ధి చెప్పాలన్నారు. బీజేపీ పార్టీ రైతుల సంక్షేమాన్ని మరిచి కార్పొరేట్ సంస్థల కోసం పనిచేస్తున్నదన్నారు. బీజేపీ పార్టీ ధన బలం అయితే కాంగ్రెస్ పార్టీ ప్రజా బలంతో ముందుకు వెళ్తుందని ఆయన అన్నారు. కడియం కావ్య వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని పర్వత గిరి గ్రామంలో పుట్టి, పెరిగి, చదువుకొని మళ్లీ వర్ధన్నపేటకు వచ్చి వైద్యురాలిగా ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించిన విషయం వారికి తెలువక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. బూత్‌కమిటీలే పార్టీకి పునాదులు. రానున్న రోజులలో కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. మనవరాలు వయసున్న అమ్మాయి చేతిలో ఓడిపోయిన ఎర్రబెల్లి సిగ్గులేకుండా తిరుగుతూ, ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల ప్రజలు కుర్చీ మడతపెట్టి కొడితే అటు ఎర్రబెల్లికి, ఇటు ఆరూరికి దిమ్మ తిరిగిపోయిదన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డా.కడియం కావ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ దవాఖానలో వసతులు లేక ఇబ్బందులు పడుతున్నా, ఏనాడు ఆరూరి పట్టించుకోలేదన్నారు. కరోనా క్లిష్ట సమయంలోను ఇక్కడి ప్రజలకు సేవలను అందించాను. మీరు ఆశీర్వదిస్తే మరిన్ని సేవలను అందిస్తాను. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

### వర్ధన్నపేట కాంగ్రెస్ లో భగ్గుమన్న వర్గ విభేదాలు...

వర్ధన్నపేటలో జరిగిన కాంగ్రెస్ బూత్ అధ్యక్ష, కన్వీనర్లు, ముఖ్యకార్యకర్తల సమావేశంలో వర్గ విభేదాలు బయట పడ్డాయి. పాత కాంగ్రెస్ కార్యకర్తలను కాదని కొత్త కార్యకర్తలకు విలువ, గౌరవం ఇస్తున్నారని, రాజకీయ బ్రోకర్లకు పెద్దపీట వేస్తున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యకార్యకర్తల సమావేశంలో కడియం శ్రీహరి, ఎంపీ అభ్యర్థి కావ్య, ఎమ్మెల్యే నాగరాజు, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు. సమావేశం ముగిసే సమయంలో జరిగిన గొడవను, కార్యకర్తల ఆవేదనను పట్టించుకోకుండా నాయకులు వెళ్లిపోయారని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి వరదరాజేశ్వర్ రావు, జిల్లా అధ్యక్షురాలు స్వర్ణ దూరంగా ఉండడం చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఓబీసీ ప్రదాన కార్యదర్శి కత్తి వెంకటస్వామి, డిసిసిబి చైర్మన్ మారినేని రవీందర్ రావు, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోత్ అరుణ, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, బూత్ కమిటీ కన్వీనర్ లు, బూత్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురైన తాళ్లూరి సురేష్‌ను పరామర్శించిన బిజెపి నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్
సోమవారం భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆధ్వర్యంలో జరిగిన కొత్తగూడెం జనసభ లో పాల్గొన్న తర్వాత మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరి సురేష్ వడదెబ్బకు గురై న సందర్భంగా బుధవారం బిజెపి నాయకులు ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొంతు జ్వాలా ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భోళ్లా బిక్షపతి, జిల్లా బిజెపి సీనియర్ నాయకులు జీడుగు వెంకటేశ్వర్లు , వారి స్వగ్రామం వచ్చి తాళ్లూరి సురేష్ ను పరామర్శించారు. త్వరగా కోలుకొని పార్టీ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. పరామర్శించిన వారిలో జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి జంపాల రవి, మండలా ఉపాధ్యక్షుడు బంధం నాగేశ్వరరావు , యువ మోర్చా మండల అధ్యక్షుడు కాలసాని పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.కె నన్నేబి పార్థివ దేహానికి నివాళులర్పించిన వివిధ పార్టీల నాయకులు




టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్
మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ షేక్ వజీర్ తండ్రి స్వతంత్ర సమరయోధులు షేక్ బాబు సాహెబ్ సతీమణి షేక్ నన్నేభీ (95) బుధవారం ఉదయం పరమ పరమపదించారు. ఆమె మృతి తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వరరావు, రమ, రావినూతల గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టికొండ రామకృష్ణ, సొసైటీ అధ్యక్షులు మైనేని నారాయణ, చేబ్రోలు మల్లికార్జున్ మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే జమాలుద్దీన్ , బంధం సైదులు, గణపారం వెంకటేశ్వర్లు, టిడిపి మండల అధ్యక్షులు రావట్ల సత్యనారాయణ,సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, గుగులోత్ పంతు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, ఎర్రగాని నాగరాజు, వజీర్ మాతృమూర్తి షేక్ నన్నేభి మృతికి సంతాపం తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఆర్ఎంపీ, పీఎంపీలు ఇంజెక్షన్ వేయడానికి అనర్హులు

### డిప్యూటీ డీఎంహెచ్ఓ గోపాల్ రావు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో ఆర్.ఎం.పి వైద్యం వికటించి పట్టణానికి చెందిన నవీన్ అనే వ్యక్తి మృతి చెందిన దుర్ఘటన సోమవారం దినపత్రికలలో వచ్చిన ఈ కథనానికి డిప్యూటీ డీఎంహెచ్వో గోపాల్ రావు స్పందించి బుధవారం సందర్శించారు. అనంతరం వర్ధన్నపేట పట్టణంలోని లక్ష్మీ క్లినిక్ ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆర్.ఎం.పి, పి.ఎం.పీ.లు ఇంజక్షన్లు వేయడానికి అనర్హులని, నిబంధనలు ఎవరు అతిక్రమించిన చట్టరీత్యా చర్యలు ఉంటాయని గోపాలరావు స్పష్టం చేశారు.



## అడ్డగోలు హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ఓడించాలి

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



అడ్డగోలు హామీలతో మోసం చేసి, అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీని ఓడించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని చెన్నారం, నల్లబెల్లి, ఉప్పరపల్లి, రాందన్ తండా, కట్ర్యాల, ఇల్లంద, బండౌతపురం, దమ్మనపేట, రామవరం, కొత్తపల్లి గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో పాటు, వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ రాగానే రైతులు, నేతన్న ఆత్మహత్యలు, కరెంట్ కోతలు, మోటార్లు కాలిపోవడం ప్రారంభమయ్యాయని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలు నెరవేరాలంటే బీఆర్ఎస్ గెలవాలన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల తప్పుడు ఆరోపణలకు సరైన సమాధానం ఇవ్వాలి. లేకపోతే అమాయక ప్రజలు నమ్మే అవకాశం ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో మన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకే ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలుపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీకి సంబంధించి దేవుళ్లపై ఒట్టేసి కొత్త నాటకానికి తెరలేపారన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఎందుకు ఓటు వెయ్యాలి. కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీకి చేసిన మోసానికి శాశ్వతంగా తన రాజకీయ సమాధి తప్పదన్నారు. బిజెపిలో చేరిన ఆరూరి రమేష్ ను ఓడించి, వర్ధన్నపేట ప్రజలు ఓటుతో సమాధానం చెప్పాలన్నారు.

## మణికొండలో అగ్ని ప్రమాదం

**హైదరాబాద్:** మణికొండ మున్సిపాలిటీలో అగ్ని ప్రమాదం జరిగింది. పంచవటి కాలనీలో రోడ్డు పక్కనే ఉన్న గుడిసె, పాన్ షాప్ రోడ్ నెంబర్ 16లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఫిలింనగర్ ఫైర్ స్టేషన్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అగ్ని ప్రమాదంలో గుడిసె, పాన్ షాపు పూర్తిగా దగ్ధమయ్యాయని తెలిపారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని పోలీసులు వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## నిస్వార్ధ సేవకురాలిగా ప్రజల ముందుకు వస్తున్న...

### బీఎస్పీ పార్లమెంట్ అభ్యర్థి పంజా కల్పన

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:
పేదింటి బిడ్డగా, నిస్వార్ధ సేవకురాలిగా ప్రజల ముందుకు వస్తున్న తనను దీవించి, గెలిపించాలని వరంగల్ బీఎస్పీ పార్లమెంట్ అభ్యర్థి పంజా కల్పన అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో బీఎస్పీ పార్లమెంట్ అభ్యర్థి పంజా కల్పన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. ప్రజా సేవ కోసం తన ప్రభుత్వ ఉద్యోగానికి సైతం రాజీనామా చేసిన తనను వరంగల్ పార్లమెంట్ ప్రజలు ఆశీర్వదించి, పార్లమెంట్ కు పంపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన కడియం కావ్య బిఆర్ఎస్ పార్టీ టికెట్ ప్రకటించిన అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన తీరు ప్రజలను నయవంచనకు గురి చేసే విధంగా ఉందన్నారు. కడియం శ్రీహరి ప్రజా సేవ చేయాలనుకుంటే తను ఎమ్మెల్యేగా సేవలు అందించాలని, కానీ అధికార దాహంతో అధికారంలో ఉన్న పార్టీలోకి చేరి ఊసరవెల్లులు సైతం సిగ్గుపడేలా వ్యవహారిస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ ను అసెంబ్లీ ఎన్నికల్లో రెండుసార్లు వర్ధన్నపేట ఎమ్మెల్యేగా గెలిపిస్తే దందాలు, భూకబ్జాలు, ఇసుక మాఫియా చేసి, రైతులను నియోజకవర్గ ప్రజలను దోచుకొని వేల కోట్లు సంపాదించాడని ఆరోపణలు గుప్పించారు.




## రెడ్డీ సంక్షేమ సంఘం కృతజ్ఞత సభను దిగ్విజయం చేయండి

### రెడ్డి సంక్షేమ సంఘం రాయపర్తి మండలం

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం నుండి గురువారం జరిగే రెడ్డి కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని రాయపర్తి మండల రెడ్డి సంక్షేమ సంఘం కమిటీ కోరారు. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతగా మే 2న చింతగట్టు (కరీంనగర్ రోడ్డు)లో గల కేఎల్ఎం ఫంక్షన్ హాల్ లో సభను ఏర్పాటు చేశామని తెలిపారు. గత పది సంవత్సరాల నుండి పోరాటం చేసినా, గత ప్రభుత్వాలు పట్టించుకోకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ను ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి వర్గాలకు కృతజ్ఞత సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, దొంతి మాధవరెడ్డి, కడియం శ్రీహరి, మామిడాల యశస్విని రెడ్డి, తదితర ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్లు తెలిపారు. కావున మండలంలోని అన్ని గ్రామాల రెడ్డి బంధుమిత్రులు, యువకులు అందరూ పాల్గొని సభను విజయవంత చేయాలని కోరారు. ఈ కార్యక్రమ ప్రయాణానికి కావాల్సిన రవాణా ఏర్పాట్లను ఎస్ఆర్ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండలం రెడ్డి సంక్షేమ సంఘ మండల సభ్యులు, బిల్లా సుధీర్ రెడ్డి, రెంటల గోవర్ధన్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, పైడిపల్లి భీమారెడ్డి, బిల్లా వెంకట్రెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు, రెడ్డి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
02-05-2024



## మజ్లిస్ కోటలో అమిత్ షా

(మొదటి పేజీ తరువాయి)..

అమిత్‌షా రోడ్ షోలో పాల్గొన్నారు.
రోడ్ షోలో బిజెపి నాయకులతో కిక్కిరిసింది. రోడ్ షో దారి పొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ మాధవీ లతకు మద్దతు ఇచ్చి గెలిపించాలని అభ్యర్థించారు. జై శ్రీరామ్, జై హింద్ నినాదాలతో ముందుకు సాగారు. పాత బస్తీ రోడ్లన్నీ బిజెపి కార్యకర్తలు,నాయకులతో నిండిపోయింది. రోడ్ షో ముగిసే సరికి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు రాత్రి పది గంటల సమయం కావడంతో అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదికపై రెండే రెండు నిమిషాలు హడావుడిగా ప్రసంగించి ముగించారు. గత 40 ఏళ్లలో మజ్లిస్‌పాలనలో పాతబస్తీ ఏమాత్రం బాగుపడలేదని, బిజెపి అభ్యర్థి, సోదరి మాధవీలతను గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. ఈ సారి ఎన్నికల్లో బిజెపి దేశవ్యాప్తంగా 400 సీట్లు సాధించి మోడీ మూడోసారి ప్రధాని అవుతారని స్పష్టం చేశారు. దీంతొ అప్పటికే సమయం పూర్తవడంతో స్థానిక బిజెపి నాయకులు సూచించడంతో అమిత్ షా ప్రసంగాన్ని నిలిపివేశారు. అమిత్ షా వెంట బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, అభ్యర్థి మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలూ ఆగమాగం

(మొదటి పేజీ తరువాయి)..

కెఆర్‌ఎంబికి అప్పగించారన్నారు. మోడీవి అన్నీ నినాదాలే తప్ప ఏ పథకం అమలు కాలేదని అన్నారు. 45 డిగ్రీల ఎండలో కూడా ఉప్పెనలా ..ఆవేశపూరితంగా తరలివచ్చిన జనాలకు కెసిఆర్ ధన్యవాదాలు తెలిపారు.

### గిరిజనులకు ఎన్నో చేశాం..

గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించడంతో పాటు బంజారా భవన్‌ను మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ నేతృత్వం లో నిర్మించుకున్నామని అన్నారు. 'గిరిజనుల చిరకాల వాంఛ అయిన గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసుకున్నాం. పది శాతం రిజర్వేషన్లు అమలు చేసుకున్నాం.. 70 ఏళ్లలో ఈ రాష్ట్రంలో పాలించిన ఏ ప్రభుత్వం ఈ పనులు చేయలేదు' అని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం మాత్రమే గిరిజనులకు మేలు చేసిందన్నారు. లంబాడీ బిడ్డలు, మేధావులు, గిరిజనులు, రైతులు ఆలోచన చేయాలన్నారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పాలనను బేరీజు వేసుకోవాలని కోరుతున్నానన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతాపం చూపించి కాంగ్రెస్‌ను మట్టి కరిపించాలని కోరారు. బిఆర్‌ఎస్ పార్టీకి స్వప్రయోజనాలు ఏమీ ఉండవని..అనుక్షణం పార్టీకి తెలంగాణ ప్రజల ప్రగతి, ప్రతి అడుగు, ప్రతి మాట ప్రజల పక్షమే అని అన్నారు. బిఆర్‌ఎస్ ఇంటి పార్టీ అని, ఈ పార్టీని ఆదరించి కాపాడుకోవాల్సిన బాధ్యత యావత్ ప్రజలపై ఉందన్నారు. గత ఐదేళ్లుగా ఎంపిగా మాలోతు కవిత కష్టపడి పనిచేస్తోందని, పార్లమెంట్‌లో తెలంగాణ హక్కుల కోసం పోరాడుతోందని అన్నారు. కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని సభకు హాజరైన ప్రజలకు విజప్తి చేశారు. ఈ రోడ్ షోలో పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, జనగామ ఎంఎల్‌ఎ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, డిఎస్. రెడ్యానాయక్, మాజీ ఎంఎల్‌ఎలు బానోత్ శంకర్ నాయక్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, రేగా కాంతారావు, హరిప్రియ నాయక్, ఎంఎల్‌సి తక్కెళ్లపల్లి రవీందర్ రావు, జడ్‌పి చైర్‌పర్సన్ కుమారి బిందు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు ఈసీ షాక్ 48 గంటల నిషేధం

(మొదటి పేజీ తరువాయి)..

ఈసీ కేసీఆర్ పై చర్యలు తీసుకుంది. సిరిసిల్ల లో కాంగ్రెస్‌పై కేసీఆర్ చేసిన అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబడుతున్నట్లు స్పష్టం చేసింది. ఆయన ఎన్నికల ప్రచారం పై తాత్కాలిక నిషేధం విధించింది.

## రాజ్యాంగాన్ని మార్చొద్దంటే తప్పా?

(మొదటి పేజీ తరువాయి)..



నన్ను బెదిరిస్తావా? ఈ ఎన్నికల్లో మీకు పరాభవం తప్పదు. గుజరాత్ ఆధిపత్యానికి తెలంగాణ పౌరుషమేంటో చూపుతాం' అంటూ ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని జగిత్యాల జిల్లా కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ జన జాతర సభలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. విపక్షాలపై ఈడీ, సీబీఐ సంస్థలతో అక్రమ కేసులు బనాయిస్తూ భయపెట్టి ఎంత కాలం బతుకుతారని, కానీ ఇక్కడ భయపడేందుకు ఎవరూ సిద్ధంగా లేరని అన్నారు. బెదిరించి పెత్తనం చెలాయించాలంటే నిజాం నవాబుకు పట్టిన గతే మోడీ, షాలకు పడుతుందని అన్నారు. తనపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసిన కేసీఆర్‌నే ఓడించామని, ఆ పార్టీని బొందపెడుతున్నామని చెప్పారు. ఢిల్లీలో బీజేపీకి ఈడీ, సీబీఐలాంటి సంస్థలు ఉండవచ్చుగానీ, తనకు నాలుగున్నర కోట్ల మంది తెలంగాణ ప్రజలు అండగా ఉన్నారని తెలిపారు. బీసీ గణనను ఎందుకు అడ్డుకుంటున్నారో అమిత్‌షా చెప్పాలని, బీసీల రిజర్వేషన్లు ఎందుకు పెంచడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. 400 సీట్లు గెలిచి రాజ్యాంగాన్ని, ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు. ఈ పదేండ్లలో మోడీ హయాంలో దళిత, గిరిజన, బలహీనవర్గాలకు ఎలాంటి న్యాయమూ జరగలేదని, దేశ సంపదంతా అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీ జనగణన చేసి వెనుకబడిన సామాజిక తరగతులకు న్యాయం చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ కల్పించిన రిజర్వేషన్లతోనే చాలా మంది దళిత, గిరిజనులు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా కొంత నిలదొక్కుకున్నారని చెప్పారు. అలాంటిది.. రిజర్వేషన్లు ఎత్తివేసే బీజేపీ రహస్య ఎజెండాపై తాను మాట్లాడినందుకే కేసు పెట్టారని అన్నారు. తాను మాట్లాడింది తప్పయితే ఈ రాష్ట్రంలోని బీజేపీ నాయకులు ఎందుకు ఫిర్యాదు చేయలేదో చెప్పాలన్నారు. నిజామాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, భవిష్యత్‌లో ఆయన కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి అవుతారని అన్నారు. సభలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, బోధన్ ఎమ్మెల్యే నిజామాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి సుదర్శన్, ధర్మపురి, వేములవాడ ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఇల్లందలో ఘనంగా మేడే వేడుకలు

**టైమ్స్‌ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:**



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ గాంధీనగర్ సెంటర్ లో బుధవారం తాపీ మేస్త్రీల సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కమిటీ అధ్యక్షుడు సుంకరి భిక్షపతి, ఉపాధ్యక్షుడు ఎం.డి.అక్బర్, కార్యదర్శి దుస్స రంజిత్, కమిటీ సభ్యుల ఆద్వర్యంలో భిక్షపతి జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... తాపీ మేస్త్రీల సంఘ సభ్యుల ందరం ఐక్యతతో సంఘటితంగా కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. ఐక్యతతో మన హక్కులను సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పిట్టల కుమారస్వామి, ఎం.డి.జలీల్, దుస్స ఎల్లస్వామి, పిట్టల యాదగిరి, పిట్టల శ్రీనివాస్, జెట్టబోయిన హరీష్, శీను, ఇట్టబోయిన సాంబయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పని గంటల పెంపు కార్మికుల శ్రమదోపిడి కోసమే...

### ఐ.ఎఫ్.టీ.యు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రవి

**టైమ్స్‌ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:**



దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 8గంటల పని కాలాన్ని 12 గంటల వరకు పెంచడం కార్మిక వర్గాన్ని శ్రమదోపిడి చేసే కుట్రలో భాగమేనని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐ.ఎఫ్.టి.యు.) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. 138వ మే డే సందర్భంగా తొర్రూరులోని ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ వద్ద ఐఎఫ్టియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ జిల్లా కోశాధికారి కే.సంపత్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా రవి హాజరై, మాట్లాడుతూ.... సంఘటిత, అసంఘటిత రంగంలో ఉన్న 45 కోట్ల మంది భారతీయ కార్మికులను అంబానీ, అధాని లాంటి గుజరాతీ కార్పొరేట్ శక్తులకు కట్టు బానిసలుగా మార్చే కుట్రలను అర్థం చేసుకోవాలని అన్నారు. కనీస వేతనం రూ.26,000 నిర్ణయించాలని, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేసి, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని రవి డిమాండ్ చేశారు. కార్మికులకు, ప్రజానీకానికి ఇచ్చిన హామీలు మరిచిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల దృష్టి మళ్లించడానికి అయోధ్యలో రాముడి గుడి, మణిపూర్లో అల్లర్లు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఓట్లేసి ఎన్నుకున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులను పార్లమెంటులో ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం, జైల్లో పెట్టడం ఈడి, సిబిఐ, ఐటి దాడులు నిర్వహించడం, ఫాసిస్టు లక్షణమేనని అన్నారు. హిందూ మతము ముసుగులో రాముడు పేరుతో ప్రజలను చీల్చి, మరోసారి అధికారంలోకి రావడానికి చూస్తున్న హిందుత్వం ఫాసిస్టు బిజెపి, ఆర్.ఎస్.ఎస్. శక్తులను రానున్న ఎన్నికలలో ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. లేదంటే భారతదేశంలో అమలవుతున్న రాజ్యాంగం ఇచ్చిన రిజర్వేషన్లను రద్దుచేసి మధ్యయుగాలనాటి మనుధర్మ శాస్త్రాన్ని తీసుకొస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 72 కనీస వేతనాల జీవోలను వాస్తవ కూలి వేతనం కంటే తక్కువగా చెల్లించాలని గెజిట్ విడుదల చేయటం సిగ్గుచేటన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంపెనీల యజమానులకు అనుకూలంగా మారి 60 లక్షల మంది రాష్ట్ర కార్మిక వర్గానికి తీరని ద్రోహం చేశారని అన్నారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా సమరశీల పోరాటాలు చేయాలని, అందుకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ముందు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు చింతా నవీన్, ఏరియా కమిటీ కార్యదర్శి ఎండి షరీఫ్, జిల్లా నాయకులు శ్రీరాం పుల్లయ్య, వేల్పుగొండ మహేందర్, ప్రసాద్, అరవపల్లి వెంకన్న, మంగళపల్లి నరసింహ, బల్ల దేవేందర్, రవి, భరణి, శివ, వెంకన్న, యాకయ్య, సాయిలు తదితరులు ప్రసంగించారు. మున్సిపల్ ఆఫీసు నుండి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ డిపో వద్ద ప్రైవేట్ హెయిర్ బస్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, రామకృష్ణ టాకీస్ ఎదురుగా సిమెంటు ఐరన్ ఎగుమతి రిక్షా కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. హరిపిరాల, చీకటాయపాలెం, చర్లపాలెం, గోపాలగిరి, మడిపల్లి, కర్కాల, వెలికట్టే, చింతలపల్లి, మడూరు తదితర గ్రామాలలో వివిధ రంగాలకు సంబంధించిన కార్మికులు ఐ.ఎఫ్.టి.యు జండాలను ఆవిష్కరించారు.

# సూపర్‌కింగ్స్‌పై పంజాబ్ గెలుపు

### చెన్నై 162/7, పంజాబ్ 163/3



**చెన్నై**
చెన్నై సూపర్‌కింగ్స్ కంచుకోట చెపాక్‌లో ఆ జట్టుకు వరుసగా రెండో మ్యాచ్‌లో షాక్. పంజాబ్ కింగ్స్ ఏడు వికెట్ల తేడాతో సూపర్‌కింగ్స్‌పై అలవోక విజయం సాధించింది. తొలుత బౌలర్లు విజృంభించగా.. స్వల్ప లక్ష్యాన్ని బ్యాటర్లు ఊదేశారు. 163 పరుగుల ఛేదనలో ఓపెనర్ జానీ బెయిర్‌స్టో (46, 30 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్), శశాంక్ సింగ్ (25 నాటౌట్, 26 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), శామ్ కరణ్ (26 నాటౌట్, 20 బంతుల్లో 3 ఫోర్లు) కదం తొక్కగా 17.5 ఓవర్లలోనే పంజాబ్ కింగ్స్ లాంఛనం ముగించింది. అంతకుముందు, రుతురాజ్ గైక్వాడ్ (62, 48 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సలు) కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో చెన్నై సూపర్‌కింగ్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 162 పరుగులు చేసింది. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో హర్‌ప్రీత్ బరార్ (2/17), రాహుల్ చాహర్ (2/16) రెండేసి వికెట్లతో మెరిశారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన సూపర్‌కింగ్స్‌కు ఓపెనర్లు మంచి ఆరంభమే అందించారు. పంజాబ్ బౌలర్లు క్రమశిక్షణతో బంతులేయగా రన్‌రేట్ సాధారణంగా ఉన్నప్పటికీ ఓపెనర్లు 64 పరుగుల భాగస్వామ్యం నిర్మించారు. భారీ షాట్లు ఆడేందుకు ఇబ్బంది పడిన రహానె నిష్క్రమణతో సూపర్‌కింగ్స్ పతనం మొదలైంది. శివం దూబె (0), రవీంద్ర జడేజా (2) స్వల్ప వ్యవధిలో అవుట్ కావటంతో సూపర్‌కింగ్స్ రన్‌రేట్ పడిపోయింది. సమీర్ రిజ్వీ (21) నెమ్మదిగా ఆడగా..మోయిన్ అలీ (15) దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. చివర్లో ఎం.ఎస్ ధోని (14) ఓ ఫోర్, సిక్సర్‌తో సూపర్‌కింగ్స్‌కు మెరుగైన స్కోరు అందించాడు.

# రాయల్స్‌తో రైజర్స్ ఢీ

### రాయల్స్‌తో రైజర్స్ ఢీ- రసవత్తర పోరుకు ఉప్పల్ సిద్ధం

హైదరాబాద్ : ఐపీఎల్ 17వ సీజన్‌లో అత్యుత్తమ బ్యాటింగ్ లైనప్‌తో అత్యుత్తమ బౌలింగ్ లైనప్ తలపడేందుకు రంగం సిద్ధమైంది. పదునైన పేస్‌తో రాజస్థాన్ రాయల్స్ ఇప్పటికే ప్లే ఆఫ్స్‌లో స్థానం ఖాయం చేసుకోగా.. రికార్డు స్కోర్లతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ రేసులో ముందంజలో కొనసాగుతుంది. గత రెండు మ్యాచుల్లో ఛేదనలో చతికిల పడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నేడు విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్ రెడ్డి కీలకం కాగా.. ట్రావిశ్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్‌పై విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. సంజు శాంసన్ సారథ్యంలో రాజస్థాన్ రాయల్స్ జోరుమీదుంది. జైస్వాల్, బట్లర్, శాంసన్ సహా పరాగ్ మంచి ఫామ్‌లో ఉన్నారు. ట్రెంట్ బౌల్ట్ నేతృత్వంలోని బౌలింగ్ దళం ప్రమాదకరంగా మారింది. రాయల్స్, రైజర్స్ మ్యాచ్‌కు ఉప్పల్‌లో పరుగుల పిచ్ సిద్ధంగా ఉంది.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066